Crime Mirror QR Code
https://epaper.crimemirror.com/

# క్రైమ్ మిర్రర్®
Voice of Anti Corruption

హైదరాబాద్
7-1-2025
వెల: రూ.5/-
పేజీలు: 10+10
సంపుటి:14
సంచిక: 56

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD

# ఫార్ములా-ఈలో క్విడ్ ప్రోకో!

## గ్రీన్ కో నుంచి బీఆర్ఎసకు 41 కోట్ల విరాళం

- 2022లో అనుబంధ సంస్థల ద్వారా చెల్లింపు
- తర్వాత 2 నెలలకే పుట్టిన కంపెనీ ఏస్ నెక్స్ట్ జెన్
- గ్రీన్ కో సంస్థ డైరెక్టర్లతోనే ఏర్పాటు
- దాంతోనే ఫార్ములా-ఈ ఒప్పందం
- ఏపీ, తమిళనాడుల్లో గ్రీన్ కో భారీ ప్రాజెక్టులు
- హైదరాబాద్‌లో పుట్టి దేశమంతా విస్తరణ
- దేశవ్యాప్తంగా ప్రాజెక్టుల విలువ లక్ష కోట్లు



హైదరాబాద్: ఫార్ములా-ఈ కార్ల రేసు నిర్వహణ రూపంలో గ్రీన్ కో ఎనర్జీస్ కంపెనీకి, బీఆర్ఎస్ పార్టీకి మధ్య పరస్పర లబ్ధి(క్విడ్ ప్రో కో) జరిగిందని రాష్ట్ర ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. హైదరాబాద్ కేంద్రంగా ఏర్పాటై దేశవ్యాప్తంగా దాదాపు లక్ష కోట్ల రూపాయల విలువైన ప్రాజెక్టులు నిర్వహిస్తున్న ఆ సంస్థ ఇక్కడి ప్రభుత్వం నుంచి ఏదో ఒక రూపంలో లబ్ధి పొందే లక్ష్యంతో పదేళ్ల పాటు అధికారంలో ఉన్న భారత రాష్ట్ర సమితికి భారీ ఎత్తున విరాళాలు ఇచ్చిందని అంచనా వేస్తున్నాయి.

2లో

# చర్లపల్లి రైల్వే స్టేషన్ ప్రారంభోత్సవం

## ఒక ట్రిలియన్ మేమిస్తాం: సీఎం రేవంత్

### భారత్‌ను ఐదు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చేందుకు సహకరిస్తాం

- ప్రధాని మోదీతో సీఎం రేవంత్‌రెడ్డి
- రాష్ట్రంలో రైల్వేల విస్తరణకు కేంద్ర ప్రభుత్వం సహకరించాలి
- ఏపీలోని బందరు పోర్టును డెడికేటెడ్ హైవే, రైల్వే లైన్‌తో అనుసంధానించాలి
- చర్లపల్లి రైల్వే టెర్మినల్ ప్రారంభోత్సవం సందర్భంగా విజ్ఞప్తి
- రాష్ట్ర పారిశ్రామిక పురోగతికి ఇవి తోడ్పడతాయన్న సీఎం
- టెర్మినల్‌ను వర్చువల్‌గా ప్రారంభించిన ప్రధానమంత్రి





**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** కేంద్ర ప్రభుత్వం సహకరిస్తే తెలంగాణ ట్రిలియన్ ఎకానమి సాధిస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. సోమవారం చర్లపల్లి టెర్మినల్‌ను ప్రదాన మంత్రి నరేంద్ర మోడీ వర్చువల్ గా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వర్చువల్ గా పాల్గొన్నా సిఎం రేవంత్.. ప్రధాని మోడీకి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడిన రేవంత్.. డ్రైపోర్టు ఇవ్వాలని ప్రధానిని కోరుతున్నాని అన్నారు. రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఆర్ఆర్ఆర్ నిర్మాణానికి, మెట్రో రైలు విస్తరణకు సహకరించాలని విజ్ఞప్తి చేస్తున్నానన్నారు.

మిగతా 2లో

# మావోయిస్టుల మందుపాతర... 8 మంది జవాన్ల మృతి

- 25 అడుగుల ఎత్తు ఎగిరి తునాతునకలైన జవాన్ల వాహనం
- 50 కిలోల పేలుడు పదార్థాల వాడకం
- 'హిడ్మా ఆపరేషన్'పై అనుమానాలు
- ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్‌లో ఘటన




మిగతా 2లో

# హెచ్ఎంపీవీ కలకలం

## బెంగళూరు, చెన్నై, అహ్మదాబాద్ నగరాల్లో

- వైరస్ బారిన పడ్డ ఐదుగురు శిశువులు
- అందరూ నెలల వయసు చిన్నారులే!
- భయపడొద్దు.. ఎలాంటి పరిస్థితినైనా
- ఎదుర్కొనడానికి సిద్ధంగా ఉన్నాం: కేంద్రం
- పాత వైరస్సే.. ఆందోళన అక్కర్లేదు: వైద్యులు

మిగతా 2లో



మిగతా 2లో

# కొత్త ఏడాదిలోనూ భారీగా నియామకాలు


## డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

- ఏడాదిలో 56 వేల కొలువులు భర్తీ చేసినట్లు వెల్లడి
- జెన్‌కో ఏఈ అభ్యర్థులకు నియామక పత్రాల పంపిణీ

హైదరాబాద్: 'ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మరుక్షణమే టీజీపీఎస్సీని పూర్తిగా ప్రక్షాళన చేసింది. యూపీఎస్సీ తరహాలో ఉద్యోగ నియామకాలకు సంబంధించి జాబ్ కేలండర్ ప్రకటించింది. పారదర్శకంగా, ఎలాంటి లోటుపాట్లు లేకుండా పకడ్బందీగా పరీక్షలు నిర్వహించి ఏడాదిలో 56 వేల మందికి ఉద్యోగ నియామక పత్రాలు అందజేసింది. ప్రతి నెలా ఏదో ఒక నియామక పత్రాలు అందజేస్తున్నాం. నూతన సంవత్సరంలో కూడా పెద్ద ఎత్తున నియామకాలుంటాయి. వాటికి సంబంధించిన నోటిఫికేషన్లు వస్తాయి..'అని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చెప్పారు.

# రాబోయే నాలుగేళ్లలో 20 లక్షల ఇదిరమ్మ ఇళ్లు

- సంక్రాంతికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తాం
- వరంగల్‌లో ఎలక్ట్రిక్ బస్సులకు మంత్రుల ప్రారంభం
- ఓరుగల్లును పూర్తిస్థాయిలో అభివృద్ది చేస్తామన్న మంత్రి పొంగులేటి



**వరంగల్, (క్రైమ్ మిర్రర్):** రాబోయే నాలుగేళ్లలో 20 లక్షల ఇదిరమ్మ ఇళ్లు కట్టిస్తాం అని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు. అన్ని మండలాల్లో మోడల్ ఇందిరమ్మ గృహాలు యుద్ధప్రాతిపదికన పూర్తి చేస్తాం. సంక్రాంతికి ఇందిరమ్మ ఇళ్లు శాంక్షన్ చేస్తాం అన్నారు. ప్రజల వద్దకే ప్రభుత్వాన్ని పంపించాం. 80 లక్షల మంది ఇందిరమ్మ గృహాల కోసం దరఖాస్తు చేసుకున్నారు. వాటిని స్క్రూటినీ చేసి పార్టీలు, కులాలు, మతాలకు అతీతంగా లబ్దిదారులకు అందిస్తాం అని అన్నారు. దరఖాస్తు చేసుకోని వారు భయపడాల్సిన పనిలేదు.



# కారులో కూర్చుని.. నిప్పంటించుకొని..

- ప్రేమజంట బలవన్మరణం.. ఘట్‌కేసర్‌లో ఘోరం
- ఇద్దరిలో అమ్మాయి మైనర్.. ఐదేళ్లుగా ప్రేమలో..
- డబ్బులివ్వకపోతే ప్రేమ గురించి ఇంట్లో చెబుతా
- అంటూ బాలికకు సమీపబంధువు బెదిరింపులు
- అతడికి రూ.1.35 లక్షలు ఇచ్చిన ప్రియుడు
- అయినా డబ్బులడగడంతో ఆత్మహత్యకు నిర్ణయం
- స్నేహితుడి నుంచి కారు తీసుకున్న యువకుడు
- కారు దగ్ధం.. గుర్తుపట్టలేని స్థితిలో మృతదేహాలు
- బంధువులకు వాట్సాపలో సూసైడ్ నోట్

# చర్లపల్లి రైల్వే స్టేషన్ ప్రారంభోత్సవం




చర్లపల్లి టెర్మినల్ ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. రైల్వే టెర్మినల్ పూర్తి చేసినందుకు ప్రధానికి తెలంగాణ ప్రజల తరపున ధన్యవాదాలు తెలియజేశారు. బందర్ పోర్ట్‌కు రైల్వే లైన్‌కు అనుమతి ఇవ్వాలని కోరుతున్నట్లు తెలిపారు. తెలంగాణలో డ్రైపోర్ట్ ఏర్పాటు ఉపయోగకరంగా ఉంటుందన్నారు. తెలంగాణ ఫార్మా ఇండస్ట్రీకి కేరాఫ్ అడ్రస్‌గా ఉందన్నారు. ఎలక్ట్రిక్ వేహికిల్ తయారీకి అనుమతి ఇవ్వాలని కోరారు. రీజనల్ రింగ్ రోడ్డు 374 కిలోమీటర్ల నిర్మాణం జరుగుతోందని.. రీజనల్ రైల్ అవసరం కూడా ఉందన్నారు. రైల్ రింగ్‌కు అనుమతి ఇవ్వాలని కోరుతున్నట్లు తెలిపారు. వికారాబాద్ నుంచి కొడంగల్ మీదుగా కర్ణాటకకు రైల్వే లైన్ నిర్మాణానికి అనుమతి ఇవ్వాలని కోరారు. ప్రధాని కోరుకుంటున్న 5 ట్రిలియన్ ఎకానమీ సకారం కావాలంటే అన్ని రాష్ట్రాల అభివృద్ధి జరగాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రం కూడా ఇందులో భాగస్వామ్యం కావాలని కోరుకుంటుందన్నారు. డ్రైపోర్ట్ ఏర్పాటు చేస్తే రాష్ట్రాభివృద్ధికి కూడా ఉపయోగకరంగా ఉంటుందని వెల్లడించారు. 1 ట్రిలియన్ ఎకానమి కాంట్రిబ్యూట్ చేసేందుకు తమకు అవసరమైన అభివృద్ధి కార్యక్రమాలకు అనుమతి ఇవ్వాలని ప్రధాన మంత్రిని సీఎం రేవంత్ రెడ్డి కోరారు. కాగా.. సికింద్రాబాద్, నాంపల్లి, కాచిగూడ రైల్వే స్టేషన్‌లపై ఒత్తిడి తగ్గించి, నగరంలో ట్రాఫిక్ రద్దీని నివారించేందుకు నాల్గో టెర్మినల్‌గా చర్లపల్లి రూపుదిద్దుకున్న విషయం తెలిసిందే. ఆరున్నరేళ్ల కాల వ్యవధిలో దాదాపు రూ.428 కోట్లతో నిర్మితమైన ఈ టెర్మినల్ అందుబాటులోకి వస్తే శివారు ప్రాంతాలకు చెందిన ప్రయాణికులకు మరింత మెరుగైన రవాణా సౌకర్యం కలుగుతుంది. అలాగే జనవరి 7 నుంచి సికింద్రాబాద్-సిర్పూర్ కాగజ్‌నగర్- సికింద్రాబాద్ (12757-12758), గుంటూరు- సికింద్రాబాద్- గుంటూర్ ఎక్స్‌ప్రెస్ (17201-17202), సికింద్రాబాద్- సిర్పూర్ కాగజ్‌నగర్- సికింద్రాబాద్ ఎక్స్‌ప్రెస్(17233-17234) రైళ్లకు చర్లపల్లిలో అదనపు స్టాపేజ్ ఏర్పాటు చేసినట్టు అధికారులు తెలిపారు. హైదరాబాద్ స్టేషన్ నుంచి చెన్నై సెంట్రల్ వెళ్లి వచ్చే రైళ్లు (12603-12604) మార్చి 7 నుంచి,. గోరఖ్‌పూర్- సికింద్రాబాద్ వెళ్లి వచ్చే రైళ్లు (12589-12590) మార్చి 12 నుంచి చర్లపల్లి టెర్మినల్ నుంచే రాకపోకలు సాగిస్తాయని అధికారులు చెప్పారు.

## మావోయిస్టుల మందుపాతర...
# 8 మంది జవాన్ల మృతి

రాయపూర్,జనవరి6(ఆర్ఎన్ఎ): ఛత్తీస్‌గఢ్‌లోని సుకుమా జిల్లాలో మావోయిస్టులు ఘాతుకానికి పాల్పడ్డారు. కుత్రు అటవీ ప్రాంతంలో భద్రతాబలగాలు ప్రయాణిస్తున్న వాహనాన్ని మందుపాతర పెట్టి పేల్చివేశారు. ఈ ఘటనలో 9 మంది జవాన్లు మృతి చెందగా.. పలువురికి గాయాలయ్యాయి. ఐఈడీ పేలిన సమయంలో వ్యాన్‌లో 15 మంది జవాన్లు ఉన్నట్లు సమాచారం. క్షతగాత్రులను బీజాపూర్ జిల్లా ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. పెట్రోలింగ్‌లో భాగంగా ఉదయం జవాన్లు కుత్రు అటవీ ప్రాంతంలో ప్రయాణిస్తుండగా.. వారిని లక్ష్యంగా చేసుకొని మావోయిస్టులు ఐఈడీ పేల్చివేశారు. గతకొన్నాళ్లుగా ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్, సుకుమా జిల్లాల్లో మావోయిస్టుల కదలికలు పెరుగుతున్నాయి. ఈ క్రమంలో పోలీసులు, మావోయిస్టుల మధ్య తరచూ కాల్పులు చోటు చేసుకుంటున్నాయి. శనివారం అర్ధరాత్రి ఛత్తీస్‌గఢ్ లోని బస్తర్ ప్రాంతంలో భద్రతా దళాలు, మావోయిస్టులకు మధ్య జరిగిన కాల్పుల్లో నలుగురు మావోయిస్టులు మృతి చెందగా..ఓ కానిస్టేబుల్ ప్రాణాలు కోల్పోయినట్లు అధికారులు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో సోమవారం భద్రతా దళాలు మావోయిస్టుల కోసం గాలిస్తున్న సమయంలో ఈ ఘటన చోటుచేసుకుంది. ఛత్తీస్‌గఢ్ దండకారణ్యం నెత్తురోడుతోంది. తాజాగా.. మావోయిస్టుల ఘతుకానికి తొమ్మిది మంది జవాన్లు మరణించారు. ఈ దారుణ ఘటన ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్‌లో చోటుచేసుకుంది.. మావోయిస్టులు భద్రతా బలగాల వాహనాన్ని మందుపాతరతో పేల్చేశారు. ఈ ఘటనలో తొమ్మిది మంది జవాన్లు మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. మందుపాతర పేలుడులో 9 మంది మరణించగా.. ఆరుగురికి గాయాలయ్యాయని పోలీసులు తెలిపారు.. ముగ్గురి పరిస్థితి విషమంగా ఉందని స్థానిక పోలీసు అధికారులు తెలిపారు.. మరణించిన తొమ్మిది మందిలో ఎనిమిది మంది దంతెవాడ డిస్ట్రిక్ట్ రిజర్వ్ గార్డ్ జవాన్లు, ఒక డ్రైవర్ ఉన్నారు. దంతేవాడ, నారాయణపూర్-బీజాపూర్ జిల్లాల నుంచి బృందాలు పాల్గొన్న జాయింట్ ఆపరేషన్ తర్వాత సిబ్బంది తిరిగి వస్తున్నారని, ఈ సమయంలో ఈ ఘటన చోటుచేసుకుందని బస్తర్ ఎఉ తెలిపారు. దివారం బస్తర్ ప్రాంతంలో భద్రతా బలగాలతో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఐదుగురు మరణించారు. ఆదివారం 4 మృతదేహాలను స్వాధీనం చేసుకోగా.. సోమవారం మరో మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు.. ఈ ఎన్కౌంటర్ నారాయణపూర్ -దంతేవాడ జిల్లాల సరిహద్దు వెంబడి దక్షిణ అబుజ్‌మాద్‌లోని అటవీ ప్రాంతంలో శనివారం సాయంత్రం జరిగింది.

# హెచ్ఎంపీవీ కలకలం

అయితే, ఆ పాపకు చికిత్స చేసి, డిశ్చార్జి కూడా చేసినట్టు కేంద్ర ఆరోగ్య శాఖ తెలిపింది. అదే ఆస్పత్రిలో.. అదే సమస్యతో బాధపడుతున్న ఎనిమిది నెలల వయసున్న బాబుకు కూడా హెచ్ఎంపీవీ పాజిటివ్ వచ్చింది. ఆ బాబుకు చికిత్స చేస్తున్నామని.. ప్రస్తుతం కోలుకుంటున్నాడని వైద్యులు తెలిపారు. అలాగే.. రాజస్థాన్‌లోని దుంగార్పూర్‌కు చెందిన రెండు నెలల వయసున్న బాబు శ్వాసకోశ ఇన్ఫెక్షన్‌తో బాధపడుతుండడంతో తల్లిదండ్రులు ఆ శిశువును అహ్మదాబాద్‌లోని ఒక ప్రైవేటు ఆస్పత్రిలో చేర్చారు. డిసెంబరు 26న ఆ బాలుడికి హెచ్ఎంపీవీ పాజిటివ్ వచ్చింది. తొలుత ఆ చిన్నారికి వెంటిలేటర్ చికిత్స అవసరమైందని.. ఇప్పుడతడి పరిస్థితి నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు. అయితే ఈ వైరస్ గురించి అంతగా ఆందోళన చెందాల్సిన పని లేదని.. ఎలాంటి పరిస్థితులు ఎదురైనా సమర్థంగా ఎదుర్కొనడానికి సిద్ధంగా ఉన్నామని కేంద్ర ఆరోగ్య శాఖ వెల్లడించింది.ఐసీఎంఆర్‌తోపాటు, ఇంటిగ్రేటెడ్ డిసీజ్ సర్వైలెన్స్ ప్రోగ్రామ్ నెట్‌వర్క్ వద్ద ఉన్న తాజా సమాచారం ప్రకారం.. దేశంలో ఫ్లూ తరహా కేసులు, తీవ్రమైన శ్వాసకోశ ఇన్ఫెక్షన్ల సంఖ్య అసాధారణ స్థాయిలో ఏమీ పెరగలేదని స్పష్టం చేసింది. అయినా, పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నామని.. సంవత్సరం పొడుగునా హెచ్ఎంపీవీ వ్యాప్తి తీరును ఐసీఎంఆర్, నేషనల్ సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్ పరిశీలిస్తూనే ఉంటాయని కేంద్ర ఆరోగ్య మంత్రి జేపీ నడ్డా పేర్కొన్నారు. కర్ణాటక, గుజరాత్, మహారాష్ట్ర ప్రభుత్వాలు కూడా.. భయపడాల్సిన పని లేదని ప్రజలకు భరోసా ఇచ్చాయి. బెంగళూరులో గుర్తించినవి ఇప్పటికే దేశంలో ఉన్న పాత వైరస్ రకాలేనని.. అవి ప్రాణాంతకం కాదని, కాబట్టి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని కర్ణాటక ఆరోగ్య మంత్రి దినేశ్ గుండూరావ్ ప్రకటించారు. బెంగళూరులో రెండు కేసులు నమోదైన నేపథ్యంలో రాష్ట్ర ఆరోగ్య శాఖ అధికారులతో ఆయన భేటీ అయి పరిస్థితిని సమీక్షించారు. ఆ శిశువులిద్దరి ఆరోగ్యం సాధారణంగానే ఉందని తెలిపారు.ప్రజలందరూ సాధారణ ముందుజాగ్రత్త చర్యలు పాటించాలని సూచించారు. ఈ వైరస్ ప్రధానంగా పిల్లలపై ప్రభావం చూపుతుందని.. సాధారణ జలుబు తరహా ఇన్ఫెక్షన్‌కు కారణమవుతుందని, కొవిడ్-19 లాగా వ్యాపించదని ఆయన స్పష్టం చేశారు.

# మార్కెట్లపై చైనా వైరస్ ప్రకంపనలు
## భారీగా నష్టపోయిన షేర్ మార్కెట్

**ముంబై,(క్రైమ్ మిర్రర్):** కొత్త వైరస్ ప్రకంపనలతో షేర్ మార్కెట్ కుదేలయ్యింది. మరోసారి వైరస్ గుబులు మొదలైంది. దేశంలో హెచ్ఎంపీవీ కేసులు వెలుగు చూసిన వేళ సూచీలు అమ్మకాల ఒత్తిడి ఎదుర్కొన్నాయి. ఆసియా మార్కెట్ల నుంచి బలహీన సంకేతాలు, విదేశీ మదుపర్ల అమ్మకాలు సూచీలను పడేశాయి. ఇంట్రాడేలో సెన్సెక్స్ 1400 పాయింట్ల మేర పతనం అవ్వగా.. నిఫ్టీ 23,550 స్థాయికి చేరింది. ఆసియా మార్కెట్ల నుంచి బలహీన సంకేతాలు కూడా మన మార్కెట్లపై ప్రభావం చూపాయి. మరికొన్ని రోజుల్లో అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్ బాధ్యతలు స్వీకరించనున్న నేపథ్యంలో చైనా సహా మరికొన్ని దేశాలపై టారిఫ్‌ల భయం వెంటాడుతోంది. దీంతో జపాన్ నిక్కీ, హాంకాంగ్, షాంఘై మార్కెట్లు నష్టాల్లో ముగిశాయి. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, రిలయన్స్, ఐటీసీ, టాటా స్టీల్ వంటి అధిక వెయిటేజీ ఉన్న స్టాక్స్‌లో అమ్మకాల ఒత్తిడి సూచీల పతనానికి కారణమయ్యాయి. దేశీయ ఈక్విటీ మార్కెట్లలో ఎఫ్ఐఐల అమ్మకాలు కొనసాగుతుండడం మన మార్కెట్లలో అమ్మకాల ఒత్తిడికి కారణమని అనలిస్టులు విశ్లేషిస్తున్నారు. మదుపర్ల సంపదగా భావించే బీఎస్ఈలో నమోదిత కంపెనీల మొత్తం మార్కెట్ విలువ దాదాపు రూ.12 లక్షల కోట్ల మేర క్షీణించి రూ.439 లక్షల కోట్లకు చేరింది. ఉదయం సెన్సెక్స్ 79,281.65 (క్రితం ముగింపు 79,223.11) పాయింట్ల వద్ద ఎ÷-లాట్‌గా ప్రారంభమైంది. ఉదయం కాసేపు లాభనష్టాల మధ్య చలించింది. బెంగళూరులో ఇద్దరు చిన్నారుల్లో హెచ్ఎంపీవీని గుర్తించినట్లు వార్తలు రావడంతో సూచీల పతనం ప్రారంభమైంది.అనంతరం భారీ నష్టాల్లోకి జారుకుంది.

# కారులో కూర్చుని.. నిప్పంటించుకొని..

(మొదటి పేజీ తరువాయి)

ఘట్‌కేసర్ రూరల్: ఓ ప్రేమ జంట ఆత్మహత్యకు పాల్పడింది. ఇద్దరూ బలవన్మరణానికి పాల్పడిన తీరు మాత్రం అత్యంత హృదయవిదారకంగా, ఒళ్లు గగుర్పొడిచేలా ఉంది. ప్రేమికుల్లో అమ్మాయి మైనర్. ప్రేమ విషయాన్ని ఇంట్లో చెబుతానని బాలికను ఆమె సమీప బంధువు బ్లాక్‌మెయిల్ చేయడంతో ఆ జంట భయపడిపోయింది. కారులో కూర్చున్న ఇద్దరూ ఒంటిపై పెట్రోలు పోసుకొని నిప్పంటించుకున్నారు. పెద్ద ఎత్తున చెలగరేగిన మంటల్లో కారు పూర్తిగా దగ్ధమవగా.. ఇద్దరూ సజీవదహనమయ్యారు. మృతదేహాలు గుర్తుపట్టలేనంతగా కాలిపోయాయి. మేడ్చల్ జిల్లా ఘట్‌కేసర్ పరిధిలో సోమవారం సాయంత్రం జరిగిన ఈ ఘటన తీవ్ర సంచలనం సృష్టించింది. మృతులు యాదాద్రి-భువనగిరి జిల్లా బీబీనగర్‌కు మండలం జమీలపేట్‌కు చెందిన 25 ఏళ్ల పర్వతం శ్రీరామ్, 17 ఏళ్ల బాలిక! కారు మంటల్లో చిక్కుకోవడాన్ని పోలీసులు తొలుత ప్రమాదవశాత్తు జరిగిన ఘటనగా భావించారు. శ్రీరామ్, సూసైడ్ నోట్‌ను తన బంధువులకు వాట్సాప్ చేయడంతో ఆత్మహత్యగా నిర్ధారించారు. పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం.. శ్రీరామ్‌కు పోచారం మునిసిపాలిటీ, నారపల్లిలో సైకిల్ షాపు ఉంది. ఆ దుకాణం పక్కనే ఉండే ఓ మైనర్ బాలికతో శ్రీరామ్‌కు పరిచయమైంది. ఐదేళ్లుగా ఇద్దరూ ప్రేమించుకుంటున్నారు. ఆ బాలిక ఇంటర్ చదువుతోంది. అయితే బాలిక ప్రేమ విషయం ఆమె సమీప బంధువైన మక్తాకు చెందిన చింటుకు 15 రోజుల క్రితం తెలిసింది. అప్పటి నుంచి బాలికను చింటు బ్లాక్‌మెయిల్ చేస్తున్నాడు. తాను అడిగినన్ని డబ్బులు ఇవ్వాలని, లేదంటే ప్రేమ విషయం ఇంట్లో వాళ్లకు చెబుతానని బాలికను వేధింపులకు గురిచేస్తున్నాడు. ఈ విషయాన్ని ఆమె, శ్రీరామ్‌కు చెప్పడంతో అతడు చింటుకు రూ.1.35లక్షలు ఇచ్చాడు. అయితే మరిన్ని డబ్బులు కావాలంటూ కాలేజీకి వెళ్లి మరీ చింటు ఆమెను వేధింపులుకు గురిచేయడం, శ్రీరామ్ దగ్గర ఇవ్వడానికి డబ్బులేమీ లేకపోవడంతో.. ప్రేమికులిద్దరూ ఆత్మహత్య చేసుకోవాలని నిర్ణయించుకున్నారు. శ్రీరామ్ సోమవారం ఉదయం 10 గంటలకు బోడుప్పల్‌కు చెందిన తన స్నేహితుడు నవీన్ వద్ద ఎర్టిగా కారు (టీఎస్ 08 జేయు 1163)ను అడిగి తీసుకొని బాలికతో కలిసి వెళ్లాడు. సాయంత్రం ఘనాపూర్ వద్ద ఓఆర్ఆర్ సర్వీసు రోడ్డు సమీపంలో కారు ఆపాడు. లోపల ఇద్దరూ ఒంటికి నిప్పంటించుకున్నారు. కారులో పెద్దగా మంటలు చెలరేగి పేలుడు సంభవించింది. మంటలకు తాలలేక శ్రీరామ్ కారులోంచి బయటకొచ్చి ఫుట్‌పాత్‌పై పడిపోయి అక్కడిక్కడే మృతి చెందాడు. కారు డోర్ లాక్ కావడంతో బాలిక లోపలే సజీవదహనమైంది. కారు దగ్ధమవుతుండటాన్ని చూసిన వాహనదారులు, పోలీసులకు సమాచారమిచ్చారు. వారు ఘటనాస్థలికి చేరుకొని ఫైరింజన్ ద్వారా మంటలను అదుపులోకి తెచ్చారు. కాగా చింటు బ్లాక్‌మెయిల్ కారణంగానే తాము ఆత్మహత్యకు పాల్పడుతున్నట్లు శ్రీరామ్ సూసైడ్ నోట్ రాసి బాలిక తల్లిదండ్రులకు, తన అన్న కుమారుడికి వాట్స్‌పలో పంపించాడు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు. ఘటనపై కేసు నమోదైంది.



# రాబోయే నాలుగేళ్లలో 20 లక్షల ఇదిరమ్మ ఇళ్లు

(మొదటి పేజీ తరువాయి)

ఇందిరమ్మ గృహాలు అనేది నిరంతర పక్రియ, అర్హులకు తప్పకుండా ఇస్తాం. అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్రూం ఇళ్లను పూర్తి చేసి అందిస్తాం అని అన్నారు. ఇకపోతే ఓరుగల్లును పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పని చేస్తున్నారని రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. నగరంలో భద్రకాళి ట్యాంక్ బండ్, టెక్స్ టైల్ పార్క్, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం నిధులు కేటాయించినట్లు జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి పొంగులేటి వెల్లడించారు. వరంగల్ రీజియన్‌కు తెలంగాణ ఆర్టీసీ కేటాయించిన 112 ఎలక్ట్రిక్ బస్సుల్లో సోమవారం 50 బస్సులను మంత్రులు పొంగులేటి, పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ ప్రారంభించారు. హనుమకొండ బాలసముద్రం హయగ్రీవాచారి గ్రౌండ్‌లో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేసి బస్సులను ప్రారంభించారు. మరో 25 బస్సులను సంక్రాంతి లోపు, మిగతా వాటిని ఆ తర్వాత ప్రారంభిస్తామని పొంగులేటి తెలిపారు. అనంతరం హనుమకొండ కలెక్టరేట్‌లో అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ముగ్గురు మంత్రులూ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.. 'పర్యావరణానికి హాని కలగకుండా తెలంగాణ ఆర్టీసీని బలోపేతం చేస్తున్నాం అని అన్నారు. అందుకే ఎలక్ట్రికల్ బస్సులను అందుబాటులోకి తెస్తున్నట్లు వెల్లడించారు. హైదరాబాద్‌కు ఏ టెక్నాలజీ వచ్చినా వెంటనే దాన్ని వరంగల్‌కూ తెస్తాం. ఉమ్మడి ఏపీలో 25 లక్షల ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చాం. 4.5 లక్షల గృహాలను ఇప్పుడు మొదటి విడతలో ఇస్తాం అన్నారు. రైతు భరోసాపై వేలాది మంది రైతుల అభిప్రాయాలను సేకరించిన తర్వాతే నిర్ణయం తీసుకున్నట్లు మంత్రిపొంగులేటి వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ ఎకరానికి రూ.12 వేలు చొప్పున రైతు భరోసా కింద ఇవ్వాలని నిర్ణయించాం. వ్యవసాయ యోగ్యమైన ప్రతి ఎకరాకు రైతు భరోసా ఇస్తాం. జనవరి 26 నుంచి రైతు భరోసా, రేషన్ కార్డులు అందిస్తాం. భూమిలేని అర్హులైన పేదలకు ఏటా రూ.12వేలు ఇస్తాం. బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్ ఒకవేళ 200 ఎకరాలు సాగు చేస్తే ఆయనకూ రైతు భరోసా ఇస్తాం. 25 లక్షల మంది అన్నదాతలకు రూ.2 లక్షల రుణమాఫీ చేశాం అన్నారు. సన్న వడ్లు పండించిన రైతన్నలకు రూ.500 బోనస్ ఇచ్చాం. గత ప్రభుత్వం పదేళ్లలో మర్చిపోయిన రేషన్ కార్డులను మేము ఇవ్వబోతున్నాం. ప్రజలు ఇందిరమ్మ రాజ్యంలో ఏం కోరుకున్నారో అవన్నీ నెరవేరుతాయి. పేదోడి సొమ్ము విదేశాలకు పంపించిన అక్రమార్కుడిపై చట్టప్రకారం కేసులు పెడితే ప్రతిపక్షాలు రౌడీళ్లా ప్రవర్తిస్తున్నాయి. ప్రతిపక్షాల చిల్లర మాటలకు మా అభివృద్ధి పనులే సమాధానం చెప్తాయని అన్నారు.

# కొత్త ఏడాదిలోనూ భారీగా నియామకాలు

తెలంగాణ విద్యుదుత్పత్తి సంస్థ (జెన్‌కో)లో ఏఈ పోస్టులకు ఎంపికైన 315 మంది అభ్యర్థులకు సోమవారం ఆయన నియామక పత్రాలు అందజేశారు. సచివాలయం ఎదుట ఉన్న రాజీవ్‌గాంధీ విగ్రహ ప్రాంగణంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కొలువుల కోసం కొట్లాడిన నిరుద్యోగుల ఆశలను గత పదేళ్లలో బీఆర్ఎస్ పాలకులు అడియాసలు చేశారని విమర్శించారు. కొలువులు లేక నిరాశ నిస్పృహలకు గురైన నిరుద్యోగ యువత ఇందిరమ్మ రాజ్యం వస్తేనే ఉద్యోగాలు వస్తాయని భావించి ప్రజా ప్రభుత్వాన్ని తీసుకువచ్చారని అన్నారు. వారి ఆశలు వమ్ము చేయకుండా ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో ఉద్యోగావకాశాలు, స్వయం ఉపాధి కల్పించేందుకు సీఎం, మంత్రివర్గం నిరంతరం కృషి చేస్తున్నట్లు తెలిపారు. దేశ, విదేశీ పెట్టుబడులు ఆకర్షించే విధంగా ఈ నెల 9న తెలంగాణ రెన్యూవబుల్ ఎనర్జీ పాలసీ%-%2025ని ప్రకటించనున్నామని డిప్యూటీ సీఎం వెల్లడించారు. తెలంగాణను మిగులు విద్యుత్ రాష్ట్రంగా తీర్చిదిద్దడానికి ప్రణాళికలు తయారు చేశామన్నారు.

# అందుబాటులోకి ఆరాంఘర్- జూ పార్క్‌ఫ్లై ఓవర్
## లాంఛనంగా ప్రారంభించిన సిఎం రేంవత్ రెడ్డి
## దివంగత మన్మోహన్ సింగ్ పేరు పెడుతున్నట్లు ప్రకటన
## పాతబస్తీ అభివృద్ధిలో ఎంతో కీలకమన్న ఎమ్మెల్యే అక్బరుద్దీన్

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** ఆరాంఘర్- జూ పార్క్ ఫ్లై ఓవర్ అందుబాటులోకి వచ్చింది. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఘనంగా ప్రారంభించారు. రూ.799 కోట్ల జీహెచ్ఎంసీ నిధులతో ఆరంఘార్ చౌరస్తా నుంచి జూపార్క్ వరకూ 6 లైన్ల ఫ్లై ఓవర్‌ను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్మించింది. 4.08 కిలోమీటర్ల పొడువు, 23 మీటర్ల వెడల్పుతో అధికారులు దీన్ని నిర్మించారు. నగరంలో పీవీ ఎక్స్‌ప్రెస్ వే తర్వాత ఇదే రెండో అతి పెద్ద ఫ్లై ఓవర్.సోమవారం మధ్యాహ్నం సీఎం రేవంత్ రెడ్డి.. మంత్రులు, అధికారులతో కలిసి దీన్ని ఘనంగా ప్రారంభించారు. అనంతరం దీనికి దివంగత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ పేరు పెడుతున్నట్లు సిఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఈ ఫ్లై ఓవర్ ప్రారంభం కావడంతో నగరంలో ట్రాఫిక్ కష్టాల నుంచి ప్రజలకు ఉపశమనం లభించనుంది. ఆరంఘార్ ఫ్లై ఓవర్ అందుబాటులోకి వస్తే బెంగళూరు హైవే నుంచి హైదరాబాద్ నగరంలోకి ట్రాఫిక్ అంతరాయం లేకుండా తేలికగా ప్రవేశించవచ్చు. అలాగే ఎంజీబీఎస్ బహదూర్ పుర నుంచి ఎయిర్‌పోర్ట్, బెంగళూరు హైవేకు సులువుగా వెళ్లొచ్చు. తాడ్ బన్ జంక్షన్, దానమ్మ హాట్స్, శాస్త్రీపురం, హాసన్ నగర్, శివరాంపల్లి జంక్షన్ల వద్ద ట్రాఫిక్ చిక్కులు లేకుండా దీనిపైనుంచి నగర వాసులు సులభంగా ప్రయాణించవచ్చు. ఎస్ఆర్డీపీ కింద నిర్మిస్తున్న 42 ప్రాజెక్టుల్లో ఇప్పటివరకూ 36 ఫ్లై ఓవర్లు, అండర్ పాసులు అందుబాటులోకి వచ్చాయి. కాగా, 37వ ప్రాజెక్టుగా ఆరంఘార్-జూ పార్క్ ఫ్లై ఓవర్ తాజాగా అందుబాటులోకి వచ్చింది. ఈ సందర్భంగా ఓల్డ్ సిటీ చాలా అందమైన నగరమని.. ఇక్కడ ఉండే ప్రజలంతా ప్రేమానురాగాలతో ఉంటారని ఎంఐఎం ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఒవైసీ తెలిపారు.. ఈ కార్యక్రమంలో అక్బరుద్దీన్ పాల్గొని ప్రసంగించారు. 'ఓల్డ్ సిటీలో ఇంత పెద్ద ఫ్లై ఓవర్ ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. రూ.301 కోట్లతో సివరేజ్ పనులు ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు. వర్షం నీరు, మురుగు నీరు కలవకుండా వేర్వేరు లైన్ ఏర్పాటు చేయడం సంతోషం. మురుగు నీరును కూడా బాగు చేయడానికి ట్రీట్‌మెంట్ ప్లాంట్లు ఏర్పాటు చేస్తున్నారని.. దీంతో మూసీలో మురుగు లేకుండా చేయడానికి అవకాశం కలుగుతుంది.'అని వివరించారు.

## బస్తర్‌లో జర్నలిస్టు హత్య.. హైదరాబాద్‌లో నిందితుడి అరెస్టు



**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** ఛత్తీస్‌ఘడ్‌లోని బస్తర్ జిల్లాలో జరిగిన జర్నలిస్టు ముకేశ్ మర్డర్ కేసుతో లింకున్న వ్యక్తిని హైదరాబాద్‌లో అరెస్టు చేశారు. ఆ హత్య కేసులో అతన్ని ముఖ్య అనుమానితుడిగా భావిస్తున్నారు. బీజాపూర్ పోలీసు శాఖకు చెందిన సిట్ బృందం అతన్ని అరెస్టు చేసింది. సురేశ్ చంద్రాకర్ సోదరులైన రితేశ్ చంద్రాకర్, దినేశ్ చంద్రాకర్, మహేంద్రను అరెస్టు చేసినట్లు బస్తర్ పోలీసులు తెలిపారు. రితేశ్‌ను రాయ్‌పూర్‌లో.. దినేశ్, మహేంద్రలను బీజాపూర్‌లో అరెస్టు చేశారు. హైదరాబాద్‌లో మరింత లోతుగా గాలింపు చేస్తున్నామన్నారు. జర్నలిస్టు ముకేశ్ చంద్రాకర్ మర్డర్ కేసులో పరారీలో ఉన్న ప్రధాన నిందితుడు సురేశ్‌ను అరెస్టు చేసినట్లు బీజాపూర్ సిట్ ఇంచార్జీ మయాంక్ గురుజార్ తెలిపారు. హైదరాబాద్‌లో ఆదివారం రాత్రి అరెస్టు చేసినట్లు చెప్పారు.

## త్వరలో బుల్లెట్ ట్రైన్ కల సాకారం : ప్రధాని మోదీ



**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** భారత్‌లో త్వరలోనే బుల్లెట్ ట్రైన్ కల సాకారం కానుంది అని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. రైల్వేలో మౌలిక సదుపాయాల కల్పన అత్యాధునికంగా, శరవేగంగా జరుగుతోందని తెలిపారు. ఆధునిక హంగులతో నిర్మితమైన చర్లపల్లి రైల్వే టెర్మినల్‌ను వర్చువల్‌గా ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కేంద్ర మంత్రులు అశ్విని వైష్ణవ్, సోమన్న, కిషన్ రెడ్డి, బండి సంజయ్, గవర్నర్ జిష్ణుదేవ్ వర్మతో పాటు పలువురు పాల్గొన్నారు. ఈ ప్రాజెక్టును రూ. 428 కోట్లతో చేపట్టారు. 19 ట్రాక్‌లు, ఐదు లిఫ్ట్‌లు, ఐదు ఎస్కలేటర్లు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ.. చర్లపల్లి రైల్వే టెర్మినల్‌తో సౌకర్యవంతమైన ప్రయాణం సాధ్యమవుతుంది. కనెక్టివిటీకి అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నాం. వికసిత్ భారత్ సంకల్పంతో ముందుకు వెళ్తున్నాం. మెట్రో నెట్ వర్క్ 1000 కి.మీ. పైగా పరిధి విస్తరించింది. రైల్వే ఆధునీకరణకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నాం. జమ్మూకశ్మీర్, ఒడిశా, తెలంగాణలో కొత్తగా కనెక్టివిటీకి ఏర్పాట్లు జరిగాయి. దేశ వ్యాప్తంగా అన్ని ప్రాంతాలకు కనెక్టివిటీ పెంచేలా కృషి చేస్తున్నాం. ఒక్కో అడుగు వేసుకుంటూ దేశంలో కొత్త పుంతలు తొక్కిస్తున్నాం. నాలుగు విభాగాల్లో రైల్వేలను అభివృద్ధి చేస్తున్నాం. మారుమూల ప్రాంతాల అభివృద్ధే మా లక్ష్యం. రైల్వేలో మౌలిక సదుపాయాల కల్పన అత్యాధునికంగా, శరవేగంగా జరుగుతోంది. వందే భారత్, అమృత్ భారత్, నమో భారత్ రైళ్లను ప్రవేశపెట్టాం. వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌లో స్లీపర్ వంటి సౌకర్యాలు కల్పించాం. హైస్పీడ్ రైళ్ల కోసం డిమాండ్ పెరుగుతోంది. త్వరలోనే భారత్‌లో బుల్లెట్ ట్రైన్ కల సాకారం అవుతుంది. కోట్లాది మంది ప్రజలను వందే భారత్ రైళ్లు గమ్య స్థానాలకు చేర్చుతున్నాయి. గడిచిన పదేండ్లలో 30 వేల కిలోమీటర్ల రైల్వే లైన్లను నిర్మించాం. భారత రైల్వేలకు బెంచ్ మార్క్ క్రియేట్ చేస్తున్నాం. దశాబ్ద కాలంలో రైల్వే కొత్తరూపం సంతరించుకుంది. రైల్వే ఆధునికీకరణ దేశం ముఖచిత్రాన్నే మారుస్తోంది అని ప్రధాని నరేంద్ర మోదీ వ్యాఖ్యానించారు.

## బీజేపీ, కాంగ్రెస్‌కు కూడా గ్రీన్‌కో ఎన్నికల బాండ్లు ఇచ్చింది : కేటీఆర్



**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** గ్రీన్‌కో 2022లో ఎన్నికల బాండ్లు ఇచ్చింది. 2023లో ఫార్ములా ఈ రేసు జరిగింది. కాంగ్రెస్, బీజేపీకి కూడా గ్రీన్‌కో బాండ్లు ఇచ్చింది. ఫార్ములా ఈ రేసు కారణంగా గ్రీన్ కో నష్టపోయింది. అందుకే మరుసటి ఏడాది స్పాన్సర్‌షిఫ్ నుంచి తప్పుకుంది. అది క్విడ్ ప్రోకో ఎలా అవుతుంది..? ఇది రేవంత్ రెడ్డి టీం చేస్తున్న దుష్ప్రచారమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. పార్లమెంట్ ఆమోదించిన ఎన్నికల బాండ్లు అవినీతి ఎలా అవుతుంది. దేశ వ్యాప్తంగా అన్ని పార్టీకు వచ్చిన బాండ్లపై చర్చకు సిద్ధం అని కేటీఆర్ స్పష్టం చేశారు. ఫార్ములా ఈ కార్ రేసింగ్ నిర్వహించిన గ్రీన్‌కో సంస్థ ద్వారా బీఆర్ఎస్‌కు రూ. కోట్ల లబ్ధి చేకూరినట్లు ప్రభుత్వం పేర్కొంది. బీఆర్ఎస్ పార్టీకి ఎన్నికల బాండ్ల ద్వారా రూ. 41 కోట్లు చెల్లించినట్లు వెల్లడించింది. గ్రీన్‌కో, అనుబంధ సంస్థలు 26 సార్లు బాండ్లు కొన్నట్లు తెలిపింది. 2022లో ఏప్రిల్ 8 నుంచి అక్టోబర్ 10 మధ్య బాండ్లు కొన్నట్లు ప్రభుత్వం తెలిపింది. ఏప్రిల్ 8న 20 బాండ్లు, అక్టోబర్ 10న 6 బాండ్లు కొన్నట్టు ప్రభుత్వం వెల్లడించింది. ఫార్ములా-ఈ కారు రేసు కేసులో విచారణ నిమిత్తం కేటీఆర్ ఏసీబీ ఆఫీస్‌కు చేరుకున్నారు. అయితే న్యాయవాదులతో కలిసి విచారణకు రావడంపై పోలీసులు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఏసీబీ ఆఫీస్ ప్రధాన గేటు వద్దే కేటీఆర్ కారును అడ్డుకున్నారు. దీంతో సుమారు 45 నిమిషాలపాటు అక్కడే వేచి ఉన్నారు. తనను అడ్వకేట్ల సమక్షంలోనే విచారించాలని పట్టుబట్టారు. పోలీసులు అనుమతించకపోవడంతో విచారణకు హాజరు కాకుండా అక్కడి నుంచి వెనుతిరిగారు. అయితే ఈ క్రమంలో తన లిఖితపూర్వక స్టేట్‌మెంట్‌ను ఏసీబీ డీఎస్పీకి అందించారు. ఏసీబీ తనపై నమోదు చేసిన కేసులో తాను తెలంగాణ హైకోర్టును ఆశ్రయించిన విషయాన్ని అందులో ప్రస్తావించారు. అలాగే 'తనకు పంపిన నోటీసులు కేసుకు సంబంధించి తన నుంచి సమాచారంతోపాటు సంబంధిత పత్రాలను ఏసీబీ కోరింది. అయితే అవి ఎలాంటి పత్రాలో స్పష్టత ఇవ్వలేదు. అవి ఎలాంటి పత్రాలో స్పష్టత ఇచ్చి.. తనకు కొంత సమయం ఇవ్వాలని అందులో కోరారు. అదేవిధంగా రాజ్యాంగం, చట్టం తనకు కల్పించిన హక్కులను వినియోగించుకుంటూనే.. కేసు దర్యాప్తునకు హాజరై సహరిస్తానని తెలిపారు. అయితే హైకోర్టులో తాను వేసిన క్వాష్ పిటిషన్ తీర్పు రిజర్వులో ఉందని, తీర్పు వచ్చేదాకా తనకు గడువు ఇచ్చే అవకాశం పరిశీలించాలని' ఏసీబీ డీఎస్పీ మజిద్ ఖాన్‌ని కోరారు.




## తప్పుడు ఎత్తిచూపితే జైలుకు పంపుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం : కవిత

**ఆదిలాబాద్, (క్రైమ్ మిర్రర్):** కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న తప్పుడు పనులను నిలదీస్తే అక్రమంగా కేసులు బనాయించి జైలుకు పంపుతుందని బీఆర్ఎస్ నేత, ఎమ్మెల్సీ కవిత విమర్శించారు. మంగళవారం జిల్లాలోని ఇంద్రవెల్లి మండల కేంద్రంలోని అమరవీరుల స్థూపానికి బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బోథ్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్‌తో పాటు పలువురు నాయకులు పాల్గొని నివాళులర్పించారు. ఆసిఫాబాద్‌లోని దేవునిగూడ గ్రామంలోని ఆదివాసీ గోండు అక్కాచెల్లెళ్ళతో ఎమ్మెల్సీ కవిత ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వారు చూపించిన ఆప్యాయతకు, అభిమానానికి కవిత హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. అమరవీరుల స్థూపానికి నివాళులర్పించిన అనంతరం ఎమ్మెల్సీ కవిత మీడియాతో మాట్లాడారు. ప్రజల తరఫున ఎవరు తమ గళం వినిపించినా ప్రభుత్వం వారిపై తప్పుడు కేసులు పెట్టి వేధింపులకు గురిచేస్తున్నదని ఆమె మండిపడ్డారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై రేవంత్ సర్కారు ప్రతీకారేచ్ఛతో రగిలిపోతున్నదని, అందుకే ఆయనపై తప్పుడు కేసులు పెట్టి వేధిస్తున్నదని ఆరోపించారు. ప్రభుత్వం తమపై ఎన్ని అక్రమ కేసులు పెట్టినా భయపడేది లేదని ఎమ్మెల్సీ కవిత స్పష్టం చేశారు. ప్రజల హక్కుల కోసం తమ పోరాటం నిరంతరం కొనసాగుతూనే ఉంటుందని అన్నారు. ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రైతు భరోసా కింద రైతులకు ఎకరాకు రూ.15 వేలు ఇస్తామని హామీ ఇచ్చిందని, కానీ ఇప్పుడు ఆ మొత్తాన్ని రూ.12 వేలకు తగ్గించి రైతులను తీవ్ర నిరుత్సాహానికి గురిచేసిందని కవిత విమర్శించారు.

## ఎంజిబిఎస్ నుంచి చంద్రాయణగుట్టకు మెట్రో

### పాతబస్తీ నిర్వాసితులకు పరిహారం అందచేత

### ఎండి ఎన్వీఎస్ రెడ్డితో కలసి అందించిన ఓవైసీ




**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** హైదరాబాద్ పాతబస్తీ మెట్రో రైలు భూ నిర్వాసితులకు హైదరాబాద్ కలెక్టరేట్‌లో ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ చెక్కుల పంపిణీ చేపట్టారు. ఈ సందర్భంగా మెట్రో రైలు ఎండీ ఎన్వీఎస్ రెడ్డి మాట్లాడుతూ.. రూ.741 కోట్ల వ్యయంతో ఎంజీబీఎస్ నుంచి చాంద్రాయణగుట్ట వరకు 7.5 కిలోమీటర్ల మేర మెట్రో లైను నిర్మిస్తున్నట్లు చెప్పారు. నాలుగేళ్లలో మెట్రో నిర్మాణం పూర్తి చేస్తామన్నారు. మెట్రో నిర్మాణంలో జర్మన్ సాంకేతికత వినియోగిస్తామని చెప్పారు. భూ నిర్వాసితులకు గజానికి రూ. 81వేల పరిహారం చెల్లిస్తున్నట్లు తెలిపారు. తొలుత సోమవారం 40 మందికి చెక్కుల పంపిణీ చేపట్టినట్లు పేర్కొన్నారు. ఎంజీబీఎస్ నుంచి చాంద్రాయణగుట్ట వరకు మొదటి దశలోనే పూర్తి చేయాల్సి ఉండగా.. ఆస్తుల సేకరణ, అలైన్‌మెంట్ వివాదాలతో పదేళ్లుగా నిలిచిపోయింది. దీంతో రెండో దశలో చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. అవసరమైన రైట్ ఆఫ్ వే కోసం ముందుగా రహదారులు విస్తరించాలి. సర్వే చేపట్టగా 1100 ఆస్తులను సేకరించాల్సి ఉంటుందని అధికారులు తేల్చారు. ఇందుకు సంబంధించి భూసేకరణ నోటిఫికేషన్లు విడతల వారీగా జారీ చేశారు. చదరపు గజానికి రూ.81 వేలుగా పరిహారం ఇవ్వడానికి హైదరాబాద్ జిల్లా కలెక్టర్ నిర్ణయించారు.

## సంగారెడ్డి జిల్లాలో దారుణం సాఫ్ట్‌వేర్ దంపతుల ఆత్మహత్య

**సంగారెడ్డి, (క్రైమ్ మిర్రర్):** సంగారెడ్డి జిల్లాలో విషాదం చోటు చేసుకుంది. సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ దంపతులు ఆత్మహత్య చేసుకోవడం స్థానికంగా కలకలం రేపింది. వివరాల్లోకి వెళ్తే.. సందీప్, కీర్తి అనే దంపతులు కుటుంబ కలహాలతో విరక్తి చెంది బలవన్మరణానికి పాల్పడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ దవాఖానకు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## 'ఈ వైరస్ ఇప్పటిది కాదు.. 2001లోనే కనుగొన్నారు'



హైదరాబాద్: హ్యూమన్ మెటా న్యూమోవైరస్ వైరస్‌పై పెద్దగా భయపడాల్సిన అవసరం లేదని అంటున్నారు తెలంగాణ ఆరోగ్య శాఖామంత్రి దామోదర రాజనర్సింహ హెచ్ఎంపీవీ వైరస్ అనేది కొత్త వైరస్ కాదని, 2001లోనే ఈ వైరస్ ఉనికిని గుర్తించినట్లు ఆయన తెలిపారు. నాటి నుంచే ప్రపంచ వ్యాప్తంగా ఈ వైరస్ వ్యాప్తిలో ఉందన్నారు. ఈ వైరస్ శ్వాసకోశ వ్యవస్థపై స్వల్ప ప్రభావం చూపిస్తుందన్నారు. వ్యాధి సోకిన వ్యక్తి దగ్గినప్పుడు, తుమ్మినప్పుడు అతని నోటి నుంచి వచ్చే తుంపర్ల ద్వారా మరొకరికి ఈ వైరస్ వ్యాపిస్తుందన్నారు. చైనాలో ఈ ఏడాది హెచ్ఎంపీవీ కేసులు ఎక్కువ సంఖ్యలో నమోదుతువున్నట్లు తెలుస్తోందని, ఇతర దేశాల్లో, ఇతర రాష్ట్రాల్లో దీని తీవ్రత ఎలా ఉందనే పరిస్థితిని సమీక్షిస్తున్నామని దామోదర రాజనర్సింహ పేర్కొన్నారు.కేంద్ర ఆరోగ్య శాఖ అధికారులతో మన రాష్ట్ర ఆరోగ్య శాఖ అధికారులు రెగ్యులర్‌గా కో-ఆర్డినేట్ చేసుకుంటున్నారని, ఈ వైరస్ విషయంలో ప్రస్తుతానికి భయపడాల్సిన అవసరం లేదని, జాగ్రత్తగా ఉంటే సరిపోతుందన్నారు. రాష్ట్రంలో అన్ని రకాల వైద్య సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని, ఎటువంటి పరిస్థితిని అయినా ఎదర్కొనేందుకు ప్రభ/త్వం వైద్య పరంగా సంసిద్ధంగా ఉందన్నారు.డిసీజ్ సర్వైలెన్స్ సిస్టమ్‌ను మరింత బలోపేతం చేయాలని, అన్నిరకాల వనరులతో సిద్ధంగా ఉండాలని ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులను, జిల్లా అధికారులను అప్రమత్తం చేయడం జరిగిందన్నారు. సోషల్ మీడియాలో ప్రజలను భయ భ్రాంతులకు గురి చేసేలా నిరాధార తప్పుడు సమాచారాన్ని ప్రచారం? చేస్తే ప్రభుత్వం చాలా సీరియస్‌గా పరిగణిస్తోందని హెచ్చరించారు దామోదర.

## రైతు భరోసాపై నాట్లు వేస్తున్న కూలీల నిరసన

### వరంగల్ డిక్లరేషన్ పత్రాలను దహనం చేసిన కూలీలు



**వనపర్తి, (క్రైమ్ మిర్రర్):** రైతు భరోసాపై కాంగ్రెస్ ఎన్నికల్లో ఇచ్చిన హామీని నెరవేర్చాలని రాష్ట్ర వ్యాప్తంగా అన్ని వర్గాల ప్రజల నుంచి ఆందోళనలు మొదలయ్యాయి. తాజాగా వనపర్తి జిల్లా పెద్దగూడెం గ్రామంలో మహిళా కూలీలు నాట్లు వేస్తున్న నిరసన వ్యక్తం చేశారు. 'రేవంత్ రెడ్డి మాటలు నమ్మి మోసపోయాం. మహిళకు రూ.2,500 ఇస్తామంటే గంప గుత్తగా ఓట్లు వేశాం. కానీ కేసీఆర్ హయాంలో వచ్చే రైతు బంధును బొందపెట్టి మానోట్లో మట్టి కొట్టారు' అని మహిళలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇచ్చిన మాట ప్రకారం రైతు భరోసా ఎకరానికి ?15,000 చెల్లించాలని డిమాండ్ చేశారు. సంపూర్ణ రుణమాఫీ, రైతు భరోసా ఇచ్చేవరకు పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. అనంతరం పెద్దగూడెం చౌరస్తాలో రైతులు వరంగల్ డిక్లరేషన్ సాక్షిగా ఇచ్చిన హామీలను ప్రస్తావిస్తూ ఆ హామీల పత్రాలను భోగిమంటల్లో వేసి కాల్చి తమ నిరసన వ్యక్తం చేశారు.

## ఎడిటోరియల్



# మునుపటి ఛరిష్మా మళ్లీ వచ్చేనా

### బిసి నినాదంతో బిఆర్ఎస్ యత్నం

### స్థానిక ఎన్నికలు లక్ష్యంగా రాజకీయం



బిఆర్ఎస్ బిసి నినాదం ఎత్తుకుంది. కవిత సవాళ్లు విసురుతోంది. ఇవి నిజమూనా..అయితే..రాజకీయాల నుంచి తప్పుకుంటానంటూ కవిత సవాళ్లు చేస్తోంది. దీంతో ఆమెపై కాంగ్రెస్ ఎదురుదాడి చేస్తోంది. పదేళ్లు బిసిలను దూరం పెట్టిన ఘనులని ఎదురుదాడితో కాంగ్రెస్ విమర్శలు చేస్తోంది. రానున్న స్థానిక ఎన్నికల్లో గెలిస్తేనే..బిఆర్ఎస్ నిలుస్తుంది. లేకుంటే ఇప్పుడున్న పరిస్థితి కన్నా దారుణంగా ఉంటుంది. అందుకే బిసి నినాదాన్ని ఎత్తుకుంది. పార్టీలో ఉండేవారు జరుకోకుండా ఉండాలన్న కసరత్తు చేస్తున్నారు. ఎదురుదాడితో పాటు, రైతు భరోసా, బిసి నినాదంతో ముందుకు సాగుతున్నారు. అయితే కెసిఆర్ మారోమారు రంగంలోకి దిగాలని కేడర్ కోరుకుంటోంది. ఉద్యమం నాటి కెసిఆర్‌ను చూస్తారని అంటున్నా..ఆయన పెద్దగా కదిలి రావడం లేదు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఉండదని, ఎన్నికల తరవాత గందరగోళం ఏర్పడుతుందని అంటున్నారు.రాష్ట్రంలో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులు, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని పదేళ్ల తమ పాలనలో తీసుకున్న చర్యలను వివరిస్తూ, ప్రజల్లోకి వెళ్లేలా ప్రచార కార్యక్రమాలను బిఆర్ఎస్ సిద్ధం చేస్తోంది. ప్రజల్ని మళ్లీ ఉద్యమ స్థాయిలో సిద్ధం చేయాలని కేటిఆర్ పట్టుదలగా ఉన్నారు. జనాల సమస్యలను దృష్టిలో పెట్టుకుని వర్కింగ్ ప్రెసిడింట్, మాజీమంత్రులు కేటీయార్, హరీష్ రావులే అడపాదడపా జనంలోకి వెళుతున్నారు. క్షేత్రస్థాయిలో పరిస్థితిని చూస్తుంటే బీఆర్ఎస్ అభ్యర్థులను జనాలు పట్టించుకుంటున్నట్లు లేదు. క్యాడర్ సహకారం లేకపోవడంతో నేతలు నిమిత్త మాత్రులుగా మగిలిపోతున్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో కూడా విజయం సాధిస్తామన్న అంచనాలు తలకిందులు అయ్యాయి. దీంతో కారు క్యాడర్‌లో నిరూత్సాహం ఆవహించింది. దాన్ని పొగొట్టే ప్రయత్నంలో కేటిఆర్ పలు మీటింగ్‌లు పెట్టినా పెద్దగా ఫలితం రావడం

లేదు. ఈ క్రమంలోనే స్థానిక ఎన్నికల తర్వాత రాష్ట్రంలో గందరగోళ రాజకీయాలు ఉంటాయని ఛోటామోటా నేతలు కార్యకర్తలకు సర్దిచెబుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కూలే సూచనలు ఉన్నట్లు చెపుతున్నారు. 104 మంది ఎమ్మెల్యేలు ఉంటేనే బీజేపీ తన ప్రభుత్వాన్ని కూల్చే ప్రయత్నం చేసిందని, 64 స్థానాలున్న కాంగ్రెస్ ను కూల్చడం పెద్ద కష్టం కాదని సూత్రీకరిస్తున్నారు. కేటీఆర్, హరీశ్ రావు, ఎర్రబెల్లి దయాకర్ రావు లాంటి నేతలు కొద్ది రోజుల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వం కూలుతుందని, రేవంత్ రెడ్డి బీజేపీలో చేరడం ఖాయమని ప్రచారం చేసారు. ఇదంతా చూస్తుంటే పార్టీ క్యాడర్ ను , లీడర్లను కాపాడుకోవడంతో పాటు కార్యకర్తలను కాపాడుకునే వ్యూహంతోనే బీఆర్ఎస్ నేతలు ఈ మైండ్ గేమ్ కు సిద్ధమయినట్లు తెలుస్తోంది. ఎన్నికల్లో గెలవడానికి ఎలాంటి అస్త్రలనైనా ఉపయోగించేందుకు రాజకీయ పార్టీలు వెనుకాడవు. అయితే కాంగ్రెస్ పార్టీ కూలుతుందని బీజేపీ-బీఆర్ఎస్ నేతలు చెప్పడం రానున్న రోజుల్లో ఈ రెండు పార్టీల మైత్రికి ఇదేమైనా నాందియా అన్న అనుమానాలు తలెత్తుతున్నాయి. బీజేపీకి ప్రధాన శత్రువు జాతీయ స్థాయిలో కాంగ్రెస్ మాత్రమే. బీఆర్ఎస్ జాతీయ పార్టీగా రిజిస్టర్ అయినా దాని ప్రభావం జాతీయ రాజకీయాల్లో ఏ మాత్రం లేదు. కాబట్టి దక్షిణాది రాష్ట్రాల్లో కాంగ్రెస్ కన్నా ప్రాంతీయ పార్టీలు ఉంటేనే బీజేపీకి లాభం. రాజకీయాల్లో శాశ్వత శత్రువులు-మిత్రులు ఉండరన్న నానుడి బీజేపీ- బీఆర్ఎస్ కు వర్తిస్తుంది. అదే రీతిలో శత్రువు-శత్రువు మిత్రువు అన్న నానుడి కూడా ఈ రెండు పార్టీలకు వర్తిస్తుంది. ఎందుకంటే.. జాతీయ స్థాయిలో బీజేపీకి శత్రువు కాంగ్రెస్, రాష్ట్రస్థాయిలో బీఆర్ఎస్ కు శత్రువు కాంగ్రెస్. ఈ సూత్రం ప్రకారం... బీజేపీ- బీఆర్ఎస్ లు రానున్న రోజుల్లో కాంగ్రెస్‌ను గద్దె దింపే ప్రయత్నాలు చేసే అవకాశం లేకపోలేదు. కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యేలను ఈ రెండు పార్టీలు చేర్చుకుంటాయా లేక, బీఆర్ఎస్,బీజేపీ ఎమ్మెల్యేలను కాంగ్రెస్ చేర్చుకుని కౌంటర్ ఎటాక్ చేస్తుందా... అన్నది మాత్రం వేచిచూడాల్సిందే.

---

# ఎదురుదాడి రాజకీయాలు!

తెలంగాణలో అధికారం కోల్పోయిన బిఆర్ఎస్‌కు ఇప్పుడు ఎదురుదాడి రాజకీయాలు తప్ప మరోటి కానరావడం లేదు. ఎపిలో కూడా జగన్ ఇదే తరహాలో విమర్శలకు దిగుతున్నారు. అధికారం కోల్పోయిన జగన్, కెసిఆర్ ఇద్దరు కూడా ఇప్పుడు తమ అవినీతి బయటపడకుండా, కేసులు ముందుకు రాకుండా తంటాలు పడుతున్నారు. అయితే ఇవేవీ ఆగే సూచనలు కనిపించడం లేదు. ఈ లోపు ఈ ఫార్ములా కార్ రేస్ కేటీఆర్‌కు ఉచ్చు బిగిస్తోంది. పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో తెలంగాణను అప్పులకుప్పగా చేసి పోయారు. అప్పులకు వడ్డీలు కట్టుకునే దుస్థితి ఇప్పుడు కాంగంరెస్‌కు చుట్టుకుంది. రైతుబంధు పేరుతో వేలకోట్లు దోచిపెట్టారు. ధరణి పేరుతో భూములన్నీ మాయం చేశారు. కాళేశ్వరంతో ప్రజాధనం వృధా చేశారు. ఇవన్నీ కూడా కళ్ల ముందు కనిపిస్తున్నాయి. కానీ ఇప్పుడు వాటిని వదిలి ఎదురుదాడి చేయడం, విమర్శలు చేయడం అలవాటుగా చేసుకున్నారు. బిసిల గురించి కవిత తదితరులంతా గగ్గోలు పెడుతున్న తీరు ప్రజల్లో అసహ్యం కలిగిస్తోంది. పదేళ్ల పాలనలో సర్వ వ్యవస్థలను భ్రష్టు పట్టించిన బిఆర్ఎస్ కుటుంబం ఇప్పుడు నీతి వాక్యాలు వల్లిస్తోంది. హాస్టళ్ల గురించి మాట్లాడు

అవే ఇప్పుడు యమపాశాలై వెన్నాడు తున్నాయి. ఓటమి తరవాత ఇక్కడ బిఆర్ఎస్, ఎపిలో వైసిపి ఒకే తరహా డ్రామాలు ఆడుతున్నాయి. ఎమ్మెల్యేలను లేదా ఎంపిలను లేదా క్షేత్రస్థాయిలో క్యాడర్‌ను చేర్చుకోవడంలో

అప్పనంగా ఖజానాను దోచిపెట్టి, అప్పులు చేసిన విషయాన్ని ఒపపుకోవడం లేదు. బీఆర్ఎస్ పార్టీతోనే రైతులకు లాభం జరుగుతుందని కెసిఆర్ ఎన్నికల ముందు యాత్ర ద్వారా చెప్పే ప్రయత్నం చేసినా ఫలితం



తున్నారు. హాస్టళ్లు బాగు చేసివుంటే ఇప్పుడే ఎందుకు సమస్యలు వచ్చి పడ్డాయో బిఆర్ఎస్ నేతలు చెప్పాలి. ప్రాజెక్టులను పూర్తి చేస్తే నీటి సమస్యలు ఎందుకు వస్తున్నాయో కెసిఆర్ కుటుంబం చెప్పాలి. ఇప్పటికే పార్టీలో ఉన్న అనేకమంది నేతలు ఇక లాభం లేదని పక్కచూపులు చూస్తున్నారు. ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా ఉండడంతో ప్రభుత్వానికి కూడా పెద్దగా కార్యక్రమాలు చేపట్టే వీలు లేకుండా పోయింది. అసెంబ్లీలో కెటిఆర్, హరీష్ రావులు ఇష్టం వచ్చినట్లుగా మాట్లాడి పరువు పోగొట్టుకుంటున్నారు. గతంలో విపక్ష కాంగ్రెస్‌కు అసలు మాట్లాడే అవకాశం ఇవ్వలేదన్నది మరచి పోయారు. ఇకపోతే ఇప్పుడు బిఆర్ఎస్‌ను బొందపెట్టడమే లక్ష్యంగ కాంగ్రెస్ బిజెపిలు పావులు కదుపుతున్నాయి. ఎందుకంటే ఇప్పటికే అనేకమంది బిఆర్ఎస్‌ను వీడి అధికార కాంగ్రెస్‌లో చేరుతున్నారు. ఎమ్మెల్యేలు కొందరు జారుకున్నారు. కెసిఆర్ కుటుంబ అవినీతిపై చర్చిస్తున్నారు. ఈ కార్ రేసింగ్‌లో ఇడి విచారణను కెటిఆర్ ఎదుర్కోవాల్సి ఉంది. అధికారంలో లేకున్నా ఎపిలో విపక్షంగా టిడిపి ఉన్నా బలంగా నిలబడి తిరిగి అధికారం దక్కించుకుంది. పదేళ్లు అధికారంలో ఉన్నా కుటుంబ పాలన వల్ల బిఆర్ఎస్ అధికారం కోల్పోయింది. అనేక అక్రమాలను మూటకట్టుకుంది.

తెలంగాణలో పోటీ కేవలం కాంగ్రెస్, బిజెపిల మధ్యనే ఉంది. ఈ రెండు పార్టీలు ఆధిపత్యం లక్ష్యంగా పెట్టుకుని పోరాడుతున్నాయి. దీంతో విపక్ష బిఆర్ఎస్‌లో చేరేందుకు ఎవరు కూడా ముందుకు రావడం లేదు. పదేళ్లు అధికారంలో ఉన్న పార్టీ ఇంతగా ప్రజల్లో ఆదరణ కోల్పోవడం కేవలం బిఆర్ఎస్‌లో మాత్రమే కనిపిస్తోంది. ఈ క్రమంలో వచ్చే స్థానిక ఎన్నికల్లో బిఆర్ఎస్ అత్యధిక సర్పంచ్ సీట్లు గెలిస్తేనే.రాజకీయంగా నిలుస్తుంది. అందుకే మైండ్ గేమ్ ఆడుతోంది. అసెంబ్లీ ఎన్నికల్లో అనూహ్యంగా బీఆర్ఎస్ చతికిల బడటం, కాళేశ్వరం ప్రాజెక్టుపై జరుగుతున్న ప్రచారం, ఎమ్మెల్సీ కవిత మద్యం కుంభకోణంలో జైలుకు వెళ్లడం, ముఖ్యనేతలు అనుకున్న వారంతా కారు దిగి హస్తం పార్టీలోకో, బీజేపీ గూటికో చేరడం వంటి పరిణామాలతో గులాబీ పార్టీ ఉక్కిరి బిక్కిరి అవుతోంది. దీంతో పార్టీ క్యాడర్లో జోష్ నింపేందుకు కేసీఆర్ రంగంలోకి దిగాలని కోరుకుంటున్నారు. అసెంబ్లీ సమావేశాల్లో కీలకంగా వ్యవహరిస్తారని అంతా అనుకున్నారు. కానీ అలాంటిదేమీ జరగలేదు. అసెంబ్లీ ద్వారా వచ్చిన అవకాశాన్ని కెసిఆర్ వదులుకున్నారు. రైతుల పార్టీ బీఆర్ఎస్ అని చెప్పేందుకు

రైతుబంధు గురించి మాట్లాడుతున్నారు. కానీ దక్కలేదు. ఇప్పటికిప్పుడు బిఆర్ఎస్‌ను ప్రజలు నమ్మే పరిస్థితి లేదు. కాంగ్రెస్ పార్టీ గెలుపు అంతా సీఎం రేవంత్ రెడ్డి తన భుజాల మీద వేసుకుని 8 ఎంపి స్థానాలు గెలుచుకున్నారు. బిఆర్ఎస్‌ను పూర్తిగా దెబ్బతీసేందుకు వ్యూహాలు రచిస్తున్నారు. అందుకే కాళేశ్వరం విచారణ సాగుతోంది. ఈ కార్ రేసింగ్‌లో ఇడి కూడా రంగంలోకి దిగింది. ఈ క్రమంలో గులాబీ పార్టీని నిలుపుకునేందుకు మాజీ సీఎం ఆ పార్టీ అధినేత కేసీఆర్ రంగంలోకి దిగుతారని అనుకుంటున్నా.. ఆయన సైలెంట్‌గా ఉన్నారు. ప్రత్యర్థి పార్టీ ఎమ్మెల్యేలు తమతో టచ్‌లో ఉన్నారంటూ కాంగ్రెస్ మంత్రులు వ్యాఖ్యలు చేస్తున్నారు. త్వరలోనే కాంగ్రెస్ ప్రభుత్వం కూలుతుందని బిజపి, బిఆర్ఎస్‌లు ప్రచారం చేస్తున్నా అది పెద్దగా ప్రజలు పట్టించుకునే స్థియిలో లేదు. స్థానిక ఎన్నికల తర్వాత బిఆర్ఎస్ పార్టీ ఉనికి కోల్పోతుందని జోస్యం చెబుతోంది. అయితే ఈ మూడు పార్టీలు తమదైన శైలిలో మానసిక యుద్దానికి తెర లేపాయి. ఎపిలో జగన్ ప్రభుత్వంలో బియ్యం కుంభకోణం కలకలం రేపుతోంది. పేదల బియ్యాన్ని అప్పనంగా బొక్కారు. అప్పులుచేసి వ్యవస్థలను భ్రష్టు పట్టించారు. ఇలాంటి నేతల కారణంగా ఆయా రాష్ట్రాలు దివాళా తీస్తున్నాయి.

---

కొత్త ఏడాదిలో మరింత జోష్‌తో పనిచేస్తామని ప్రధాని ప్రకటించారు. సమిష్టిగా ముందుకు సాగుతున్నామని అంటున్నారు. అయితే ఎన్‌డిఎ పక్షాల దయాదాక్షిణ్యాల మీద మోడీ ప్రభుత్వం నడుస్తోంది. అవత కాంగ్రెస్ పార్టీ కూడా అవకాశం కోసం ఎదురు చూస్తోంది. ఈ క్రమంలో ఎప్పుడు ఏమైనా జరగవచ్చు. మోడీ తన నిరంకుశ భావజాలం నుంచి బయటపడితేనే ఎన్‌డిఎ పక్షాలకు అనుకూలంగా ఉండగలరు. వివిధ రాష్ట్రాల్లో సమస్యలు, వాటి పనులు నెరవేర్చాల్సి ఉంటుంది. వికసిత భారత్ లక్ష్యంగా పదేళ్లుగా మోడీ తిరులేని నేతగా పాలన సాగించారు. గత 20 ఏళ్ల కాలానికి పోలిస్తే దేశంలో అభివృద్ధి అన్నది ఎండమావి అన్న విమర్శలు ఉన్నాయి. కార్పోరేట్లకే బిజెపి అనుకూలం అన్న ప్రచారం కూడా బలంగా ఉంది. ఆదానీ, అంబానీల సేవలె మునిగిపోయారనన్న విమర్శలు బలపడుతున్నాయి. తాజాగా ఆదానీ, సెబీ వ్యవహారంపై దుమారం రేగుతోంది. జెపిసి విచారణకు విపక్షాలు డిమాండ చేస్తున్నాయి. అయితే ఈ వ్యవహారాన్ని పెద్దగా పట్టించుకున్నట్లుగా కనిపించడం లేదు. మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చేపట్టిన సంస్కరణలు ఫలితాలిస్తాయని ఆశించారు. దేశ ప్రజలు భవిష్యత్‌పై ఆశతో ఉన్నారు. పేదలకు ఉచిత రేషన్ ఇస్తున్నామంటేనే..ప్రజల



# ఆర్థిక అభివృద్ధి విధానాలు మారాలి

### ఎన్‌డిఎ నేతలు కూడా చర్చించాలి

### తీవ్ర ఆర్థిక ఒడిదుడుకుల్లో సగటు ప్రజలు

### ఆదానీ వ్యవహారంపై నోరుమెదపని మోడీ

కొనుగోలు శక్తి లేకుండా పోయిందని గుర్తించడం లేదు. దాదాపు 80 కోట్ల మంది దీని వల్ల లబ్ది పొందారని గర్వంగా చెప్పుకోవడం సిగ్గుచేటు.. రైతులకు కనీస మద్దతు ధరలు అన్నవి రావడం లేదు. కానీ బియ్యం, ఉప్పు,పప్పుల ధరలు మాత్రం ఏటికేడు ఆకాశాన్ని అంటుతున్నాయి. అన్ని వర్గాల అభివృద్దే లక్ష్యంగా ముందుకు సాగుతున్నాం అని వివరించడం అందంగా మోసగించడం తప్ప మరోటి కాదు. దేశంలో ఎన్నో సమస్యలు పరిష్కరించడం వేరు..కానీ పేదలు, మధ్యతరగతి ప్రజలు ప్రభుత్వం అండలేకుండానే జీవించగలగాలి. కానీ ఈ పదేళ్లలో అలాంటి అవకాశాలు లేకుండా చేశాయి. భారత ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి చెందుతోందంటే వారు బాగుపడ్డ దాఖలాలు కనబడాలి. 80 కోట్ల మందికి ఫ్రీ రేషన్‌తో ఆహార సమస్య తీరిందని పేర్కొనడంతోనే దేశం ఏ మేరకు అభివృద్ది చెందిందో అర్థం చేసుకోవచ్చు. గ్రామీణ ప్రజల ఆర్థిక వికాసం సాధ్యం అవుతోందని చెప్పకుండా ఉంటే బాగుండేది. కోట్లాది మంది రైతులకు నేరుగా నగదు బదిలీ చేస్తున్నా మంటేనే వారికి తగిన గిట్టుబాటు ధరలు, వ్యవసాయ పనిముట్లు అందడం లేదని అర్థం చేసుకోవాలి. ఇన్ని సమస్యలను చర్చించకుండా అంతా బాగుందని చెప్పడం ద్వారా భారత్ వెలిగిపోతోందని అంటే నమ్మడానికి ప్రజలు సిద్దంగా లేరని గుర్తించాలి. అయితే పాలకులు సామాన్యులు బతకడమెలా అన్నది ఆలోచించడం లేదు. సామాన్యుడు తనకుతానుగా బతకగలిగినప్పుడే నిజమైన అభివృద్ధికి గీటురాయిగా చూడాలి. వచ్చే ఐదేళ్లలో భారత్ అద్భుతమైన ప్రగతి సాధించబోతుందని మోడీ సహా నేతలంతా పేర్కొనడం చూస్తే..దేశం మరో ఐదేళ్లపాటు వేచి చూడాలన్నమాట. 2047 నాటికి భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తున్నామంటున్నారు. అప్పటికి వందేళ్ల స్వాతంత్ర్య భారతం అవుతుంది. గత పదేళ్లలో 25 కోట్ల మందిని పేదరికం నుంచి బయటపడేశాం అని మోడీ చెప్పారు. అలాగే 80 కోట్ల మందికి ఉచిత రేషన్ అందిస్తున్నామని చెప్పారు. నిజానికి అభివృద్ధి జరిగివుంటే ఈ దుస్థితి ఎందుకని ప్రశ్నించుకోవాలి. ప్రజలు తిండిగింజలను కొనుక్కునే పరిస్థితిలో లేరని చెప్పకనే చెప్పారు. పేద మధ్య తరగతి ప్రజలకు సొంతింటి కాల ఎండమావిగా మారింది. పేదలు, మహిళలు, యువకులు, రైతులపై తమ ప్రభుత్వం దృష్టి సారించిందని చెప్పడమే తప్ప క్షేత్రస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పట్టించుకోవడం లేదు. అంతెందుకు జిఎస్టీ అన్నది ప్రజల రక్తామాంసాలను పీల్చి పిప్పి చేస్తోంది. జిఎస్టీ వసూళ్లు నెలకు లక్షా 70 వేల కోట్ల వసూళ్లను చూసి అభివృద్ధి అనుకుంటున్నారు. కానీ అదంతా ప్రజలను జలగల్లా పీల్చి వసూలు చేస్తున్న డబ్బుగా చూడడం లేదు. ప్రజలు స్వచ్ఛందంగా పన్నులు కట్టలేని దుర్భర పరిస్థితుల్లో ఉన్నారు.

సామాన్యులు ఇల్లు కొనుక్కునే పరిస్థితి లేదు. బ్యాంక్ వడ్డీ రేట్లు దారుణంగా ఉన్నాయి. భూములు, సిమెంట్, స్టీలు ధరలను అడ్డం పెట్టుకుని బిల్డర్లు దోపిడీ చేస్తున్నారు. ఎసి గదుల్లో కూర్చుని ఆలోచిస్తే ఎన్నటికీ అంటే 2047 నాటికి కూడా ప్రజల బతుకులు బాగుపడవని గుర్తించాలి. సామాజిక న్యాయం కేవలం రాజకీయ నినాదంగా మాత్రమే ఉంది. గత పదేళ్లలో దేశ ఆర్థిక వ్యవస్థలో అనేక గుణాత్మక మార్పులు వచ్చాయని చంకలు గుద్దుకోవడంతో సరిపుచ్చితే మార్పు రాదు.. పన్ను వ్యవస్థలో తీసుకొచ్చిన సంస్కరణల వల్ల ట్యాక్స్ చెల్లింపుదారుల సంఖ్య పెరిగింది. ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడం వల్ల పొదుపులు, పెట్టుబడులకు భద్రత ఏర్పడిందంటున్నారుద్రవ్యోల్బణం అదుపులోకి వచ్చిందన్న మాటలు శుద్ద అబద్దం. ఆర్థిక వ్యవస్థ బలోపేతమై ప్రజలకు ఉపాధి లభించేలా ప్రజా ప్రయోజనాల కోసం అనేక కార్యక్రమాలు, పథకాలు రూపొందించాల్సి ఉంది.

# సర్దార్ నగర్ నూతన మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం




**క్రైమ్ మిర్రర్ షాబాద్:** సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ నూతన పాలక వర్గ ప్రమాణస్వీకారానికి ముఖ్యఅతిథిగా హాజరైన తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ సహకార మరియు జౌలీ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, తెలంగాణ చీఫ్ మహేందర్ రెడ్డి, చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య, మాజీ ఎంపీ రంజిత్ రెడ్డి, జిల్లా గ్రంధాలయం చైర్మన్ మధుసూదన్. సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ నూతనంగా చైర్మన్ పీసరి సురేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ చిన్న జంగయ్య ను మరియు డైరెక్టర్లను అభినందించారు.ఈ నేపథ్యంలో మంత్రి మాట్లాడుతూ....హైదరాబాద్ అతి సమీపంలో ఉన్నట్టువంటి చేవెళ్ల నియోజకవర్గం అభివృద్ధి దిశలో ముందంజలో ఉంది. ఇక్కడ పండించిన పంటకి తగిన గిట్టుబాటు ధరలకు అమ్ముకునే వ్యాపారులకు హైదరాబాద్ నగరానికి ఇక్కడినుంచి నాణ్యమైన పంటలను పండించి సప్లై చేస్తున్నారు. ముఖ్యమంత్రి తీర్మానం కొరకు హైదరాబాద్ సమీపంలో ఒక మెగా మార్కెట్ ను 1000 కోట్ల నుంచి 2000 కోట్ల ఖర్చుతో ఏర్పాటు చేయాలని అన్నారు.రాబోయే రోజులలో మొయినాబాద్ ప్రజలకు మండల కేంద్రంలోని మార్కెట్ ఏర్పాటు చేస్తాంఅసెంబ్లీలో నిబంధన బడ్జెట్లో వ్యవసాయానికి 35% పెట్టిన ప్రభుత్వం రేవంత్ రెడ్డి ప్రభుత్వంభారతదేశంలోని ఏ ప్రభుత్వం చేయనటువంటి 21, కోట్లు 2 లక్షల లోపు రుణమాఫీ చేశాం. పది సంవత్సరాల పాలలో అవుటర్ రింగ్ రోడ్డును అమ్ముకున్న ఘనత కేసిఆర్ ప్రభుత్వంది.నా తల్లుల ముఖంలో సంతోషం చూడాలని బస్సు ఫ్రీగా ఇస్తున్నాం. మాట తప్పిన పార్టీలు రుణమాఫీ గురించి కానీ రైతు భరోసా కు గురించి మాట్లాడుతున్నాయి బుద్ధి లేకుండా..సిగ్గులేని పార్టీలు 10 సంవత్సరాల అధికారంలో ఉండి సిగ్గు లేకుండా మాట్లాడుతున్నాయి..రేవంత్ రెడ్డిని అభాసపాలు చేయాలంటే అది మీ తాత తరం కూడా కాదు. బిఆర్ఎస్ పాలనలో ఉన్న అప్పును కూడా సీఎం రేవంత్ రెడ్డి తీరుస్తున్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, తెలంగాణ శాసనసభ స్పీకర్ ప్రసాద్ కుమార్, చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే కాలే యాదయ్య, రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి, చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ బీమ్ భరత్, చేవెళ్ల మాజీ ఎంపీ గడ్డం రంజిత్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చెల్లా నర్సింహారెడ్డి, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ మెంబర్ చింపుల సత్యనారాయణరెడ్డి, చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండారి ఆగిరెడ్డి, సింగిల్ విండో చైర్మన్ దేవర వెంకటరెడ్డి, ప్రతాపరెడ్డి, షాబాద్ సొసైటీ బ్యాంక్ వైస్ చైర్మన్ మద్దూరి మల్లేష్, ఇతర కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు...

# పెండింగులో ఉన్న వేతనాలను చెల్లించాలని డిమాండ్

### ఎంపిడివోకి వినతిపత్రం అందజేసిన హత్నూర పారిశుద్ధ్య కార్మికులు

### వేతన బకాయిలు చెల్లించకపోతే ధర్నా చేస్తామని హెచ్చరిక



**హత్నూర, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి డిసెంబర్ 06 :** పెండింగులో ఉన్న వేతనాలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ పారిశుద్ధ్య కార్మికులు సోమవారం హత్నూర ఎంపిడిఓకి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కార్మికులు ప్రెస్ నోట్ విడుదల చేశారు. గత ఎనిమిది నెలలుగా కొందరికి, ఆరు నెలలుగా మరి కొందరికి వేతనాలు చెల్లించడంలేదని కార్మికుల ఆవేదన చెందారు. సబ్బులు, యూనిఫామ్, షూజ్ లు కూడ ఇవ్వడం లేదని అన్నారు. పారిశుద్ధ్య సిబ్బందికి ఐడి కార్డులు ఇవ్వాలని వారు కోరారు. జనవరి 10 వ తేదీవరకు వేతనాలు చెల్లించకుంటే సంబంధిత కార్యాలయం ముందు ధర్నా చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల పారిశుద్ధ్య కార్మికుల ఎర్ర పోచయ్య, వెంకటయ్య, మల్లెశం, సాయిలు తదితరులు పాల్గొన్నారు.



# నార్సింగి వ్యవసాయ మార్కెట్ అభివృద్ధికి కృషి

### చైర్మన్ కోట వేణుగౌడ్

**గండిపేట్(క్రైం మిర్రర్):** నార్సింగి వ్యవసాయ మార్కెట్‌ను అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నట్లు చైర్మన్ కోట వేణుగౌడ్ అన్నారు. సోమవారం నార్సింగి వ్యవసాయ మార్కెట్ కమిటి సమావేశాన్ని నిర్వహించారు. నార్సింగి చైర్మన్, వైస్ చైర్మన్ క్యాతం ధశరథ్‌యాదవ్, కమిటి డైరెక్టర్ల ఆధ్వర్యంలో ఈ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. మార్కెట్ అభివృద్ధి పనులకై, 2 ఎకరాల మున్సిపల్ వారి ఆదీనంగా ఉన్న మార్కెట్ కమిటి స్థలం తిరిగి మార్కెట్‌కు ఇప్పించేందుకు, మార్కెట్‌లో ఉన్న క్యాటిల్ షెడ్డులకు రెంట్ ఫిక్స్ చేయుటకు, ఆఫీస్ బిల్డింగ్‌కు, యార్డులో రెండు మంచినీటి కనెక్షన్స్, మార్కెట్ యార్డులో టాయిలెట్స్ నిర్మించేందుకు ఏకగ్రీవంగా తీర్మాణించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పాల్గొన్నారు


# జనవరి 8న దివ్యాంగులకు ఉపకరణాలు పంపిణీ... జిల్లా సంక్షేమ అధికారి పి.వేణు గోపాల్ రావు

### పెద్దపల్లి అసెంబ్లీ నియోజకవర్గానికి చెంది అలింకో క్యాంప్ లో ఎంపికైన దివ్యాంగులకు అందజేత

**పెద్దపల్లి జిల్లా, క్రైమ్ మిర్రర్:** జనవరి 8న సమీకృత జిల్లా కలెక్టరేట్లో గల పెరేడ్ గ్రౌండ్ నందు పెద్దపల్లి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని దివ్యాంగులకు ఉపకరణాలు పంపిణీ చేయడం జరుగుతుందని జిల్లా సంక్షేమ అధికారి పి వేణు గోపాల రావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.గత నెలలో అలింకో క్యాంప్ లో పాల్గొని ఎంపికైన దివ్యాంగులకు మాత్రమే ఉపకరణాలు అందించడం జరుగుతుందని, ఇంకా ఎవరైనా అర్హులైన దివ్యాంగులు ఉంటే తిరిగి ఎంపిక చేసేందుకు అలింకో వారిచే క్యాంప్ నిర్వహించడం జరుగుతుందని, అట్టి తేదీలను త్వరలోనే దివ్యాంగులకు తెలియజేస్తామని అన్నారు.ప్రస్తుతం పెద్దపల్లి అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి గత నెలలో నిర్వహించిన అలింకో క్యాంపులో ఎంపికైన దివ్యాంగులకు మాత్రమే జనవరి 8న ఉపకరణాలు పంపిణీ చేయడం జరుగుతుందని దివ్యాంగులు దీని గమనించాలని జిల్లా సంక్షేమ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.జిల్లా పౌరసంబంధాల అధికారి కార్యాలయం, పెద్దపల్లి చే జారీ చేయనైనది.

# అర్హులందరిని ఆదుకుంటున్నాం

### రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్



**గండిపేట్(క్రైం మిర్రర్):** అర్హులైన ప్రతి ఒక్కరికి సీఎం సహాయ నిధి మంజూరైయ్యేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్ అన్నారు. బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ 18వ డివిజన్‌కు చెందిన కె.అనంతరాములుకు సీఎం సహాయ నిధి 60 వేల రూపాయల చెక్కును సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి లబ్ధి చేకూరేలా చూస్తున్నామన్నారు. ఇప్పటికే నియోజకవర్గంలో అనేక మంది లబ్ధిదారులకు సీఎం సహాయ నిధి ద్వారా చెక్కులను అందించామన్నారు. రానున్న రోజుల్లో మరింత మందికి సహాయం అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో 18వ డివిజన్ కార్పొరేటర్ ప్రతినిధి గోకరి సురేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# రామగుండం కమిషనరేట్ పరిధిలో చైనా మంజా నిషేదం

### నిబంధనలకు విరుద్ధంగా చైనా మాంజా విక్రయించిన, వినియోగించిన చట్టపరమైన చర్యలు...

### ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదు: పోలీస్ కమీషనర్ శ్రీ ఎం.శ్రీనివాస్ ఐపిఎస్.,



**క్రైమ్ మిర్రర్ పెద్దపల్లి డిసెంబర్ 6:** రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధిలో చైనా మాంజ పై నిషేధం. ఎవరైనా చైనా మంజా అమ్మిన, దాని వలన ఎవరికైనా ప్రమాదం జరిగిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని పోలీస్ కమీషనర్ శ్రీ ఎం.శ్రీనివాస్ ఐపిఎస్., ఐజి గారు హెచ్చరించారం. సంక్రాంతి సందర్భంగా చైనా మాంజ ఎక్కువగా విక్రయించే దుకాణాల పై అధికారులు తనిఖీ లు నిర్వహించడం జరుగుతుందని రామగుండం పోలీస్ కమిషనర్ గారు ఒక ప్రకటన లో తెలిపారు. నైలాన్, సింథటిక్ దారాలతో తయారు చేసే ఈ చైనా మాంజాలతో పర్యవరణానికి విపత్తుగా కావడంతో జాతీయ హరిత ట్రిబ్యూనల్ ఆదేశాలను మేరకు రామగుండము పోలీస్ కమీషనరేట్ లో చైనా మాంజ వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని, చైనా మాంజా విక్రయాలు, వినియోగంపై ప్రత్యేక దృష్టి సారించడం జరిగింది. చైనా మాంజను ఉపయోగించి గాలి పటాలు ఎగురవేసే క్రమంలో ఎన్నో పక్షులు, సాధారణ ప్రజలు కూడా ప్రమాదానికి గురవుతారు. అదేక్రమంలో గాలిపటాలు ఎగురవేసే వ్యక్తులు కూడ ప్రమాదానికి గురైన సందర్భాలు అనేకం ఉన్నాయి. ఈ నేపథ్యంలో చైనా మంజా నిషేదించాం అని సీపీ గారు తెలిపారు. చైనా మాంజాపై రాష్ట్ర ప్రభుత్వం నిషేధం విధించింది. పర్యావరణ పరిరక్షణ చట్టం 1986 ప్రకారం అమ్మినా, కొనుగోలు చేసినా నేరమే. చైనా మాంజాను అమ్మితే ఏడేళ్ల జైలు, రూ.10 వేల జరిమానా కూడా వుంటుంది అని తెలిపారు. కమిషనరేట్ పరిధిలో అన్ని ప్రాంతాల్లో చైనా మాంజా విక్రయాలు జరగకుండా తగు చర్యలు తీసుకొవడం జరుగుతొందని ప్రధానంగా ప్రజలు సైతం చైనా మాంజా వినియోగించకుండా ఎవరికి హాని కలగని సాధారణ దారంతో గాలిపటాలను ఎగురవేసుకోవాలని, అలాగే ఎవరైనా చైనా మాంజా విక్రయిస్తున్న, వినియోగిస్తున్న డయల్ 100 నంబర్‌కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలనీ పోలీస్ కమిషనర్ గారు ప్రజలకు సూచించారు.

# వంద శాతం డోర్ టూ డోర్ చెత్త సేకరించాలి




### బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ బి.శరత్‌చంద్ర

**గండిపేట్(క్రైం మిర్రర్):** వంద శాతం డోర్ టూ డోర్ చెత్త సేకరణ జరగాలని బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ బి.శరత్‌చంద్ర సూచించారు. సోమవారం కార్పొరేషన్ పరిధిలోని 7వ డివిజన్‌లోని సన్‌సీటీ, 8వ డివిజన్‌లోని వ్యాలీ వ్యూ ఎంక్లివ్, 9వ డివిజన్‌లోని గణేష్‌నగర్ కాలనీలో చెత్త సేకరణ కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో శానిటరీ జవాన్లు లక్ష్మినారాయణ, సురేష్, జగన్‌మోహన్, యాదగిరి, రాము తదితరులు పాల్గోన్నారు.



# ప్రస్తుతం ఉన్న చిత్రపురి కమిటిని రద్దు చేయాలి



గండిపేట్(క్రైం మిర్రర్): ప్రస్తుతం ఉన్న చిత్రపురి కమిటిని రద్దు చేయాలని, అడ్‌హక్ కమిటిని తక్షణమే ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి అఖిల పక్షం డిమాండ్ చేసింది. చిత్రపురి సమస్యల పరిష్కారానికి అన్ని రాజకీయ పక్షాలతో ఒక జాయింట్ యాక్షన్ కమిటి ఏర్పాటు చేయాలని తీర్మాణం చేశారు. చిత్రపురి అక్రమార్కులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి ఛార్జిషిట్ చేయాలని ప్రభుత్వానికి నివేధిక ఇవ్వాలని తీర్మాణం చేశారు. తెలంగాణలో జరిగిన అతి పెద్ద కుంభకోణం చిత్రపురి అని అఖిల పక్షం పేర్కొంది. కాంగ్రెస్, సిపిఐ, సిపిఎం, ఆమ్‌ఆద్మీ, టిజేఎస్, హిందూ జాగరణ మంచ్, చిత్రపురి ఉద్యమకారులు, చిత్రపురి బాధితులు హజరైయ్యారు. త్వరలో జాయింట్ యాక్షన్ కమిటి ఆధ్వర్యంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలవనున్నట్లు తెలిపారు.

# కాంగ్రెస్ కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌ను వెంటనే అమలు చేయాలి

## రంగారెడ్డి జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షులు దుద్దాల లక్ష్మినానరాయణ



**గండిపేట్(క్రైం మిర్రర్):** ఎన్నికల ముందు వాగ్దానం చేసిన రేవంత్‌రెడ్డి కామారెడ్డి బీసీ డిక్లరేషన్ పైన ఇచ్చిన మాటలను వెంటనే అమలు చేయాలని రంగారెడ్డి జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షులు దుద్దాల లక్ష్మినానరాయణ డిమాండ్ చేశారు. ఖానాపూర్‌లోని బీజేపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కుల గణన, బీసీ కమీషన్ నివేధిక ఆధారంగా అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లో బీసీల రిజర్వేషన్ల పెంపు ఏమైందని ప్రశ్నించారు. కొత్త స్థానిక సంస్థలో ప్రస్తుతమున్న బీసీ రిజర్వేషన్లు 23 శాతం నుంచి 42 శాతానికి పెంచాలన్నారు. పంచాయతీలు, మున్సిపాలిటీలో కొత్తగా 23973 మంది బీసీలకు రాజకీయ ప్రాతినిధ్యం, స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్ల ఉప వర్గీకరణ చేయాలన్నారు. ప్రభుత్వ సివిల్ కన్స్‌ర్టక్షన్, మెయింటెనెన్స్ కాంట్రాక్టలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వాలన్నారు. బీసీ సబ్‌ప్లాన్ తగినన్ని నిధులు మంజూరు చేసేందుకు మొదటి అసెంబ్లీ సెషన్లోనే చట్టబద్ధమైన హెూదాతో మహాత్మా జ్యోతిరావు పూలే బీసీ సబ్‌ప్లాన్ ఏర్పాటు చేయాలన్నారు. బీసీ సంక్షేమానికి ఏడాదికి రూ.20 వేల కోట్లు చొప్పన ఐదేళ్లల్లో రూ.లక్ష కోట్లు కేటాయించాలన్నారు. ఎంబీసీ కులాల అభివృద్ధిని పర్యవేక్షించేందుకు ప్రత్యేక ఎంబీసీ సంక్షేమ మంత్రిత్వ శాఖ, అన్ని బీసీ కులాలల సమగ్రాభివృద్ధికి కార్పొరేషన్ల ఏర్పాటు చేయాలన్నారు. బీసీ యువత చిరు వ్యాపారులు నిర్వహించేందుకు, ఉన్నత విద్య కోసం రూ.10 లక్షల వరకు పూచీకత్తు లేని, వడ్డీ లేని రుణాలు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో నార్సింగి మున్సిపాలిటీ అధ్యక్షులు చిక్కిర భిక్షపతియాదవ్, ఉపాధ్యక్షులు దండోటికర్ నాగేష్, శివరాజ్ తదితరులు పాల్గొన్నారు.






# ప్రశ్నించే వారిపై కాంగ్రెస్ ప్రభుత్వం కక్షపూరితంగా అరెస్టులు చేయిస్తుంది

### రాజేంద్రనగర్ నియోజకవర్గ బీజేపీ పార్టీ ఇన్‌చార్జీ తోకల శ్రీనివాస్‌రెడ్డి

**గండిపేట్(క్రైం మిర్రర్):** ప్రశ్నించే వారిని కాంగ్రెస్ ప్రభుత్వం కక్షపూరితంగా పోలీసులతో అక్రమ అరెస్టులు చేయిస్తుందని రాజేంద్రనగర్ నియోజకవర్గ బీజేపీ పార్టీ ఇన్‌చార్జ్జి తోకల శ్రీనివాస్‌రెడ్డి ఆరోపించారు. నూతనంగా ఆరాంఘర్ నుంచి బహదూర్ పురా వరకు ప్రజల డబ్బులు, జీహెచ్‌ఎంసీ నిధులు 800 కోట్లు ప్రజాధనంతో నిర్మించిన ఫ్లై ఓవర్‌పై ఎంఐఎం పార్టీ జెండాలు, తోరణాలు కట్టడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. తక్షణమే వాటిని తొలగించాలని అధికారులను ఆదేశించారు. లేని యడల భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపడతామన్నారు. శంషాబాద్ ఎలైట్ హెూటల్‌లో బీజేపీ పార్టీ ప్రొగ్రామంలో ఉన్న ఆయనను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక కార్పొనరేటర్‌గా తనకు ఆహ్వానం లేకుండా ఫ్లైఓవర్ ఎలా ప్రారంభిస్తారన్నారు. గత నెలనే ఇది వాస్తవానికి ఇనాగ్రేషన్ జరగాల్సి ఉందన్నారు. స్థానిక మజ్లీస్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసి రానందున మళ్లి ఇప్పుడు ఈ కార్యక్రమాన్ని పెట్టి ఒక సీఎం అయి ఉండి కూడా ఇతర చేతగానితనం చేస్తున్నందుకు ఎంఐఎం పార్టీ సొంత న్యిధులతో పూర్తి చేసినట్లుగా చేతగాని సీఎం వాళ్లకి వత్తాసు పలుకుతూ ఎంఐఎం ఫ్లెక్సీలు పెట్టడం హేయమైన చర్య అన్నారు. వీటిని తొలగించాలని అధికారులను కోరడంతో తనను అరెస్టు చేశారన్నారు. దుర్మార్గంగా పోలీసులను పెట్టి బీజేపీ పార్టీని ఆపలేరని ఇలా బలవంతంగా చేసి షాపూర్ పీఎస్‌కు తరలించారన్నారు. అక్రమ అరెస్టులతో బీజేపీ నాయకులను అడ్డుకోలేరని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.







# అరంఘర్ ఫ్లైఓవర్‌కు సర్ధార్ వల్లభాయ్ పటేల్ పేరును నామకరణం చేయాలి

**గండిపేట్(క్రైం మిర్రర్):** అక్రమ అరెస్టులను బీజీపీని ఆపలేరని భారతీయ జనతా పార్టీ నాయకుడు బొక్క బాల్‌రెడ్డి అన్నారు. కేంద్ర ప్రభుత్వం నిధులతో ఆరంఘర్ ఫ్లై ఓవర్‌ను నిర్మించారన్నారు. కానీ ఎంఐఎం జెండాలు, ఫ్లెక్సీలతో అలంకరించి తమ సొంత నిధులతో నిర్మించినట్లు పోజులు కోడుతున్నారన్నారు. ఈ ఫ్లై ఓవర్ ఓపెనింగ్‌కు హాజరవుతున్న సీఎం రేవంత్‌రెడ్డిని అడ్డుకుంటామనే భయంతో పోలీసులు బీజేపీ నాయకులను అక్రమంగా అరెస్టులు చేశారన్నారు. ఈ ఫ్లై ఓవర్‌కు భారతీయ జనతా పార్టీ సర్ధార్ వల్లభాయ్ పటేల్ పేరును నామకరణం చేయాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. పోలీసులు బీజపీ నాయకులను ముందస్తు అరెస్టు చేయడం హేయమైన చర్య అని వారు మండిపడ్డారు.





# మైలార్‌దేవ్‌పల్లి డివిజన్‌ను ఆదర్శంగా అభివృద్ధి పరుస్తున్నాం

### కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి

**గండిపేట్(క్రైం మిర్రర్):** మైలార్‌దేవ్‌పల్లి డివిజన్‌ను ఆదర్శవంతంగా అభివృద్ధి పరుస్తున్నామని కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని రెడ్డినగర్‌లో నూతనంగా చేపడుతున్న సీసీ రోడ్డు పనులను జీహెచ్‌ఎంసీ అధికారులో కలిసి ఆయన పర్యవేక్షించారు. పనుల్లో ఎలాంటి నాణ్యత లోపాలు లేకుండా చూడాలని, అదే విధంగా పలు చోట్ల పెండింగ్‌లో ఉన్న సీసీ రోడ్డు పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రజలకు ఇబ్బంది కలగకుండా త్వరగా పనులను పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. తక్షణమే స్పందించాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో వర్క్ ఇన్‌స్పెక్టర్ రాహుల్, స్థానిక నాయకులు రమణగుప్త, రమేష్‌రెడ్డి, సంతోష్, కిషన్‌నాయక్, గోపాల్‌నాయక్, చందు, శంకర్, తలారి చిన్న, శంకర్‌రెడ్డి, అమర్ తదితరులు పాల్గొన్నారు.




# నీల్వాయి పోలీస్ ఆధ్వర్యంలో 25 మంది కి కంటి ఆపరేషన్ లు నిర్వహించిన సిపి శ్రీనివాసులు

**పెద్దపల్లి జిల్లా క్రైమ్ మిర్రర్ ప్రతినిధి:** రామగుండం పోలీస్ కమీషనర్ గారి ఆదేశాలతో వేమన పల్లి మండలం లోని ఆశ్రమ పాఠశల వద్ద మావోయిస్టు ప్రభావిత ప్రాంత ప్రజల కోసం నీల్వాయి ఆధ్వర్యంలో పోలీస్ మీకోసం లో భాగంగా నిర్వహించిన మెగా వైద్య శిబిరంలో కంటి డాక్టర్ గారు సుమారు 67 మంది కంటి సమస్యతో బాధపడుతున్న వారిని గుర్తించడం జరిగింది. వారిలో 25 మందిని చెన్నూర్ రూరల్ సిఐ సుధాకర్, నీల్వాయి ఎస్సై శ్యామ్ పటేల్ గారి ఆధ్వర్యంలో ఈరోజు మంచిర్యాల లోని శంకర్ నేత్రాలయ హాస్పిటల్ వారి సహకారం తో చెన్నూర్ లోని కిరణ్ హాస్పిటల్ లో కంటి ఆపరేషన్ శిబిరానికి తరలించడం జరిగింది. కంటి సమస్యతో బాధపడుతున్న మిగితా వారికి మళ్ళీ తేది ప్రకటించి ఆపరేషన్ క్యాంపుకు తరలించి కంటి ఆపరేషన్ చేపిస్తామని పోలీస్ వారు ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉంటు చట్టపరిధిలో సమస్యలు పరిష్కారం చేస్తూ ప్రజల భద్రత, రక్షణకోసం పని చేస్తాం అని ఎస్ఐ గారు తెలిపారు.



# మహేశ్వరంపై సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి

### నియోజకవర్గానికి రూ.153 కోట్లకు పైగా నిధులు విడుదల

### తుక్కుగూడలో ముఖ్యమంత్రి చిత్రపటానికి కెఎల్ఆర్ క్షీరాభిషేకం



**మహేశ్వరం ప్రతినిధి(క్రైమ్ మిర్రర్):** రైతు బాంధవుడు సీఎం రేవంత్ రెడ్డి అని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. చరిత్రలో ఎన్నాడూ లేని విధంగా ఏకకాలంలో రూ.2 లక్షల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డికి దక్కుతుందన్నారు.సోమవారం తుక్కుగూడ కాంగ్రెస్ కార్యాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు.ఈ సందర్భంగా కేఎల్ఆర్ మాట్లాడుతూ.ఒక్క మహేశ్వరం నియోజకవర్గానికే రూ.153కోట్లకు పైగానిధులు కేటాయించారని హర్షం వ్యక్తం చేశారు.ఈ ప్రాంత అభివృద్ధిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారని కె ఎల్ ఆర్ అన్నారు. రైతురుణమాఫీ, భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసాతో బీఆర్ఎస్, బీజేపీ పార్టీల ఉనికి కోల్పోయే ప్రమాదం ఉండటంతో కాంగ్రెస్ పై విమర్శలు గుప్పిస్తున్నారని ఎద్దేవా చేశారు. ఈనెల 26 నుంచి రైతుభరోసా,కొత్త రేషన్ కార్డులు మంజూరు చేస్తామని లక్ష్మారెడ్డి హామీ ఇచ్చారు. ఫోర్త్ సిటీ, ఆర్ ఆర్ ఆర్ ఉద్యోగాల భర్తీ, సాగునీటి ప్రాజెక్టుల పూర్తికి కాంగ్రెస్ ప్రభుత్వం కసరత్తు చేస్తుందన్నారు. బీఆర్ఎస్ హయాంలో దెబ్బతిన్న ఆర్థిక వ్యవస్థను గాడిన పెట్టేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తుందని కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి చెప్పారు. నాల్గో పట్టణాభివృద్ధికి కలుపుకుని రూ.4వేల కోట్లకు పైగా ఒక్క ఏడాదిలోనే మహేశ్వరం నియోజకవర్గానికి ప్రభుత్వం నిధులు కేటాయించిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మహిళా నాయకురాళ్లు పాల్గొన్నారు.



## పటిష్ట స్థితిలో భారత్.. మహీంద్రా గ్రూప్ చైర్మన్ ఆనంద్ మహీంద్రా

న్యూఢిల్లీ: సైనిక శక్తి, రాజకీయ సుస్థిరత, బలమైన ప్రజాస్వామ్యం తదితర అంశాల దన్నుతో అంతర్జాతీయంగా భారత్ పటిష్టమైన స్థితిలో ఉందని మహీంద్రా గ్రూప్ చైర్మన్ ఆనంద్ మహీంద్రా తెలిపారు. అవకాశాలను అందిపుచ్చుకుని, మరింతగా ఎదిగే సత్తా దేశానికి ఉందని పేర్కొన్నారు. అంతర్జాతీయంగా వివిధ దేశాల మధ్య భాగస్వామ్యాల్లో చోటుచేసుకుంటున్న మార్పులు, అనిశ్చితులను.. భారత్ అవకాశాలుగా మల్చుకోవచ్చని మహీంద్రా చెప్పారు. ప్రపంచ సరఫరా వ్యవస్థలో కీలక భాగంగా మారొచ్చని నూతన సంవత్సరం సందర్భంగా ఉద్యోగులకు ఇచ్చిన సందేశంలో ఆయన పేర్కొన్నారు. అంతర్జాతీయంగా నెలకొన్న అస్థిరత ప్రభావం ఇతర దేశాలతో పోలిస్తే భారత్‌పై తక్కువగా ఉంటుందని మహీంద్రా తెలిపారు. తమ గ్రూప్ అధిగమించిన కీలక మైలురాళ్లను ప్రస్తావిస్తూ .. అత్యంత విలువైన వాహనాల తయారీ దిగ్గజంగా ప్రపంచంలోనే 11వ స్థానానికి చేరడం, ఎలక్ట్రిక్ వాహనాలు అంచనాలకు మించి విజయవంతం కావడం గర్వించతగ్గ విషయాలని ఆయన పేర్కొన్నారు. గ్రూప్‌లోని ఇతర కంపెనీల పనితీరును కూడా ప్రశంసించారు. ఆకాంక్షలను సాకారం చేసుకోగలమనే స్ఫూర్తితో భవిష్యత్తుపై ఆశావహంగా ఉండాలని సూచించారు.

# (అ)సాధారణ బీమా

### హెల్త్ ప్లాన్లపై పన్ను ఉపశమనం సానుకూలం
### మోటార్ థర్డ్ పార్టీ రేట్ల సవరణ
### పరిశ్రమ వర్గాల అంచనా



కోల్‌కతా: సాధారణ బీమా (జీవిత బీమా కాకుండా) రంగం ఈ ఏడాది రెండంకెల వృద్ధిని చూడనుంది. నియంత్రణపరమైన అనుకూల వాతావరణానికి తోడు, వినూత్నమైన ఉత్పత్తుల ఆవిష్కరణ వృద్ధిని నడిపిస్తుందని పరిశ్రమ అంచనా వేస్తోంది. హెల్త్ ఇన్సూరెన్స్ ప్రీమియంపై జీఎస్‌టీ మినహాయింపు కల్పించడం, మోటార్ ఇన్సూరెన్స్ థర్డ్‌పార్టీ ప్రీమియం రేట్ల సమీక్ష నిర్ణయాలు తమకు అనుకూలిస్తాయని భావిస్తోంది."హెల్త్ ఇన్సూరెన్స్ రానున్న సంవత్సరాల్లోనూ వృద్ధిని నడిపించనుంది. నాన్ మోటార్, పెట్ ఇన్సూరెన్స్, లయబిలిటీ, ప్రొఫెషనల్ ఇండెమ్నిటీ, హౌసింగ్ ఇన్సూరెన్స్ వంటి నాన్ హెల్త్ విభాగాల్లోనూ బీమా వ్యాప్తి గణనీయంగా పెరగనుంది"అని ఫ్యూచర్ జనరాలి ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీ ఎండీ, సీఈవో అనూప్ రావు తెలిపారు. 14 శాతం మేర వృద్ధిని పరిశ్రమ అంచనా వేస్తున్నట్టు చెప్పారు. జీఎస్‌టీ, మోటార్ థర్డ్ పార్టీ రేట్ల విషయంలో పరిశ్రమకు సహకారం అవసరమన్నారు. "హెల్త్ ఇన్సూరెన్స్‌పై జీఎస్‌టీని తొలగిస్తే వాటి ధరలు మరింత అందుబాటులోకి వస్తాయి. దీంతో ఎక్కువ మందికి బీమా చేరువ అవుతుంది. దీనివల్ల ప్రజారోగ్యంపై ప్రభుత్వానికి భారం తగ్గుతుంది. మోటార్ థర్డ్ పార్టీ ప్రీమియం రేట్లు ఐదేళ్లుగా ఎలాంటి మార్పులకు నోచుకోలేదు. వీటిని తక్షణమే సవరించాల్సి ఉంది"అని రావు వివరించారు. వ్యయాలను తగ్గించుకుని, అత్యవసర బీమా ఉత్పత్తులను అందరికీ చేరువ చేసేందుకు డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ (డీపీఐ)ను వినియోగించుకోవాల్సి ఉందన్నారు. బీమా సుగం, బీమా విస్తార్, బీమా వాహక్స్ చర్యలు ఇందుకు వీలు కల్పిస్తాయన్నారు. అందరికీ అందుబాటు..

బీమాను అందుబాటు ధరలకు తీసుకురావాల్సిన అవసరాన్ని హెచ్‌డీఎఫ్‌సీ ఎర్గో జనరల్ ఇన్సూరెన్స్ ఎండీ, సీఈవో అనుజ్ త్యాగి ప్రస్తావించారు. "ఉత్పత్తుల అభివృద్ధి, అండర్ రైటింగ్, కస్టమర్ సేవల్లో నూతనత్వం అన్నది బీమాను పౌరులకు మరింత చేరువ చేస్తుంది"అని చెప్పారు. బీమా పరిశ్రమ పరిమాణాత్మక మార్పు వైపు అడుగులు వేస్తోందని బజాజ్ అలియాంజ్ జనరల్ ఇన్సూరెన్స్ ఎండీ, సీఈవో తపన్ సింఘాల్ పేర్కొన్నారు. డిజిటల్ ఆవిష్కరణల ద్వారా వ్యక్తిగత అవసరాలకు అనుగుణమైన బీమా ఉత్పత్తులను అందించడాన్ని ప్రస్తావించారు. విపత్తుల నిర్వహణకు సంబంధించి పారామెట్రిక్ ఇన్సూరెన్స్‌తోపాటు సైబర్ ఇన్సూరెన్స్ సైతం ప్రాముఖ్యతను సంతరించుకోనున్నట్టు చెప్పారు.




## దీర్ఘకాలిక పొదుపును ప్రోత్సహించండి

### కేంద్రానికి ఆర్థిక రంగం బడ్జెట్ వినతులు

న్యూఢిల్లీ: దీర్ఘకాలిక పొదుపును ప్రోత్సహించేలా బడ్జెట్‌లో ప్రతిపాదనలు చేయాలని కేంద్రాన్ని ఆర్థిక రంగం విజ్ఞప్తి చేసింది. ఫిక్స్‌డ్ డిపాజిట్లపై పన్ను మినహాయింపులు ఇవ్వాలని కోరింది. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అధ్యక్షతన జరిగిన ఏడో ప్రీ%-%బడ్జెట్ సమావేశంలో ఆర్థిక రంగం ప్రతినిధులు ఈ మేరకు వినతులు ఇచ్చారు. క్యాపిటల్ మార్కెట్లను మరింత మెరుగుపర్చేందుకు తీసుకోతగిన చర్యలను కూడా తెలియజేసినట్లు ఎడెల్విస్ మ్యుచువల్ ఫండ్ ఎండీ రాధికా గుప్తా వెల్లడించారు. ఎలక్ట్రిక్ వాహనాలకు, పర్యావరణహిత ప్రాజెక్టులకు రుణాలకు సంబంధించి రీఫైనాన్స్ విండోను ఏర్పాటు చేయాలని నాన్‌బ్యాంకింగ్ ఫైనాన్స్ రంగం కోరినట్లు ఫైనాన్స్ ఇండస్ట్రీ డెవలప్‌మెంట్ కౌన్సిల్ (ఎఫ్ఐడీసీ) డైరెక్టర్ రమణ్ అగర్వాల్ వివరించారు. గృహ రుణాల కంపెనీల తరహాలోనే ఎలక్ట్రిక్ వాహనాలు మొదలైన వాటికి రీఫైనాన్సింగ్ చేసేందుకు సిడ్బి, నాబార్డ్‌ల కోసం నిర్దిష్ట ఫండ్‌ను ఏర్పాటు చేయొచ్చని సూచించినట్లు పేర్కొన్నారు. కేంద్ర ఆర్థిక శాఖ కార్యదర్శి, ప్రధాన ఆర్థిక సలహాదారు తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. 2025%-%26 ఆర్థిక సంవత్సర బడ్జెట్‌ను కేంద్రం ఫిబ్రవరి 1న ప్రవేశపెట్టనుంది.

## బుల్ స్వారీలో 'ఆమె' ఫస్ట్



అమరావతి: స్టాక్ మార్కెట్లో బుల్ స్వారీ చేయడానికి మహిళా ఇన్వెస్టర్లు విపరీతమైన ఆసక్తి చూపిస్తున్నారు. కరోనా లాక్ డౌన్ తర్వాత స్టాక్ మార్కెట్లో ఇన్వెస్ట్ చేసే మహిళల సంఖ్య గణనీయంగా పెరుగుతున్నట్టు గణాంకాలు తెలియజేస్తున్నాయి. ఆర్థిక సంవత్సరం 2022 తర్వాత ప్రారంభమవుతున్న ప్రతి నాలుగు డిమ్యాట్ అకౌంట్లలో ఒకటి మహిళా ఖాతాగా ఉన్నట్లు ఎస్‌బీఐ రీసెర్చ్ నివేదిక వెల్లడించింది. 2021 నుంచి సగటున ఏటా మూడు కోట్ల ఖాతాలు ప్రారంభమవ్వగా, ఈ ఏడాది ఇప్పటికే నాలుగు కోట్లకు పైగా డిమ్యాట్ ఖాతాలు ప్రారంభం కావడం గమనార్హం. 2014లో దేశం మొత్తం మీద 2.2 కోట్ల ఖాతాలు ఉంటే ఇప్పుడు ఆ సంఖ్య 17 కోట్లు దాటింది. ముఖ్యంగా కోవిడ్ తర్వాత స్టాక్ మార్కెట్లో ఇన్వెస్ట్ చేసే వారి సంఖ్య క్రమేపి పెరుగుతూ వస్తోంది. 2014 ఆర్థిక సంవత్సరంలో పబ్లిక్ ఇష్యూల ద్వారా రూ.12,068 కోట్ల నిధులు సేకరిస్తే, 2024లో రూ.1.60 లక్షల కోట్లు స్టాక్ మార్కెట్ ద్వారా సేకరించడం గమనార్హం. ఇదే సమయంలో సిప్ విధానం ద్వారా మ్యూచువల్ ఫండ్స్‌లో ఏటా రూ.రెండు లక్షల కోట్లకుపైగా ఇన్వెస్ట్‌మెంట్స్ చేస్తున్నారు. కొత్త ఇన్వెస్టర్లలో హైదరాబాదీలు అధికంమహిళా ఇన్వెస్టర్ల విషయంలో పెద్ద రాష్ట్రాల్లో ఢిల్లీ 29.8%, మహారాష్ట్ర 27.7%, తమిళనాడు 27.5%తో మొదటి మూడు స్థానాల్లో ఉన్నాయి. చిన్న రాష్ట్రాలు కూడా కలుపుకుంటే గోవా 32%తో మొదటి స్థానంలో ఉంది.

## హైదరాబాద్‌లో సియారా గ్లోబల్ ఇన్నోవేషన్ సెంటర్

GIC Global Innovation Center

హైదరాబాద్: అమెరికాకు చెందిన కస్టమర్ ఎక్స్‌పీరియన్స్ టెక్నాలజీ సేవల సంస్థ సియారా.. హైదరాబాద్‌లో గ్లోబల్ ఇన్నోవేషన్ సెంటర్(జీఐసీ)ని ప్రారంభించింది. వ్యూహాత్మక వ్యాపార విస్తరణలో భాగంగా ఏర్పాటు చేసిన ఈ జీఐసీ సెంటర్ ప్రపంచంలో అతిపెద్దది కావడం విశేషం. ప్రస్తుతం ఈ సెంటర్‌లో 100 మంది వరకు ఉద్యోగస్తులు విధులు నిర్వహిస్తుండగా, వచ్చే రెండు నెలలో ఈ సంఖ్యను 200కి పెంచుకోనున్నట్లు కంపెనీ సీఈవో రిషీ రానా తెలిపారు. భవిష్యత్తులో ఈ సంఖ్యను 500కి పెంచుకునే అవకాశం కూడా ఉందన్నారు. హైదరాబాద్‌లో మౌలిక సదుపాయాలు భేష్‌గ్గావున్నాయని, దీంతో అంతర్జాతీ టెక్నాలజీ సంస్థలు ఇక్కడ జీఐసీలను ఏర్పాటు చేయడానికి ముందుకొస్తున్నట్లు ఆయన చెప్పారు. కంపెనీ ఆదాయం వచ్చే రెండేండ్లలో 200 మిలియన్ డాలర్లకు చేరుకుంటున్నదన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తంచేశారు.

# క్యూ3 ఫలితాలే దిక్సూచి

### ఈ వారం మార్కెట్ల ట్రెండ్‌పై అంచనాలు
### టీసీఎస్, టాటా ఎలక్సీ రెడీ
### పారిశ్రామికోత్పత్తి గణాంకాలు కీలకం
### విదేశీ అంశాలకూ ప్రాధాన్యం



ముంబై: దేశీ స్టాక్ మార్కెట్లను ఈ వారం ప్రధానంగా కార్పొరేట్ ఫలితాలు నడిపించనున్నాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సర(2024%-%25) మూడో త్రైమాసిక ఫలితాల సీజన్ ప్రారంభంకానుంది. దీనికితోడు పారిశ్రామికోత్పత్తి గణాంకాలు సైతం విడుదలకానున్నాయి. దీంతో ఇన్వెస్టర్లు అక్టోబర్%-%డిసెంబర్(క్యూ3) ఫలితాలు, ఆర్థిక గణాంకాలపై దృష్టి పెట్టనున్నట్లు విశ్లేషకులు పేర్కొన్నారు. ఇవికాకుండా ప్రపంచ రాజకీయ, భౌగోళిక అంశాలకూ ప్రాధాన్యత ఉన్నట్లు తెలియజేశారు. వివరాలు చూద్దాం..

**9న షురూ**

సాఫ్ట్‌వేర్ సేవల దిగ్గజం టీసీఎస్‌తోపాటు టాటా గ్రూప్ కంపెనీ టాటా ఎలక్సీ, ఫైనాన్షియల్ పీఎస్‌యూ ఇండియన్ రెనెవబుల్ ఎనర్జీ(ఇరెడా) గురువారం(9న) క్యూ3 పనితీరును వెల్లడించనున్నాయి. తద్వారా ఫలితాల సీజన్‌కు శ్రీకారం చుట్టనున్నాయి. ఇటీవలే స్టాక్ ఎక్స్ఛేంజీలలో లిస్టయిన ఫిన్‌టెక్ సంస్థ వన్ మొబిక్విక్ సిస్టమ్స్ మంగళవారం తొలిసారి త్రైమాసిక ఫలితాలు ప్రకటించనుంది. టీసీఎస్ పటిష్ట పనితీరు సాధిస్తే ఇటీవల అమ్మకాల బాటలో సాగుతున్న విదేశీ ఇన్వెస్టర్లు పెట్టుబడులవైపు దృష్టి పెట్టవచ్చని రెలిగేర్ బ్రోకింగ్ రీసెర్చ్ ఎస్‌వీపీ అజిత్ మిశ్రా పేర్కొన్నారు.

**దేశీ అంశాలు**

వారాంతాన(10న) ప్రభుత్వం నవంబర్ నెలకు పారిశ్రామికోత్పత్తి ఇండెక్స్(ఐఐపీ) గణాంకాలు వెల్లడించనుంది. అక్టోబర్‌లో ఐఐపీ వార్షికంగా 3.5 శాతం పుంజుకుంది. అంతేకాకుండా డిసెంబర్ నెలకు హెచ్ఎస్‌బీసీ సర్వీసెస్ పీఎంఐ గణాంకాలు విడుదలకానున్నాయి. వచ్చే నెల మొదట్లో కేంద్ర ప్రభుత్వం సార్వత్రిక బడ్జెట్‌ను ప్రకటించనుంది. దీంతో ఇన్వెస్టర్లు బడ్జెట్ ప్రతిపాదలపైనా దృష్టి పెట్టనున్నట్లు స్వస్తికా ఇన్వెస్ట్‌మార్ట్ సీనియర్ టెక్నికల్ అనలిస్ట్ ప్రవేశ్ గౌర్ అభిప్రాయపడ్డారు.

**ట్రంప్ ఎఫెక్ట్**

ఈ నెల మూడో వారంలో రిపబ్లికన్ నేత డొనాల్డ్ ట్రంప్ అమెరికా అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టనున్నారు. ఈ నేపథ్యంలో గత వారాంతాన ముడిచమురు ధరలు బలపడ్డాయి. బ్రెంట్ బ్యారల్ 75 డాలర్లను తాకింది. మరోపక్క డాలరుతో మారకంలో రూపాయి సరికొత్త కనిష్టం 85.79కు చేరింది. ఇక ఫెడ్ ఓపెన్ మార్కెట్ కమిటీ(ఎఫ్‌వోఎంసీ) గత పాలసీ నిర్ణయాలకు సంబంధించిన వివరాలు(మినిట్స్) 9న వెల్లడికానున్నాయి. ఈ అంశాలు సైతం సెంటిమెంటును ప్రభావితం చేయగలవని జియోజిత్ ఫైనాన్షియల్ సర్వీసెస్ రీసెర్చ్ హెడ్ వినోద్ నాయిర్ అంచనా వేశారు. కాగా.. విదేశీ పోర్ట్‌ఫోలియో ఇన్వెస్టర్లు దేశీ స్టాక్స్‌లో అమ్మకాలకే మొగ్గు చూపుతున్నారు. అయితే దేశీ ఫండ్స్ భారీ స్థాయిలో ఇన్వెస్ట్ చేస్తున్నాయి. ఈ అంశాలన్నీ ట్రెండ్ నిర్ణయంలో కీలకంగా నిలవనున్నట్లు మెహతా ఈక్విటీస్ రీసెర్చ్ సీనియర్ వీపీ ప్రశాంత్ తాప్సే తెలియజేశారు. శుక్రవారం(3)తో ముగిసిన గత వారం తీవ్ర ఆటుపోట్ల మధ్య మార్కెట్లు బలపడ్డాయి. బీఎస్ఈ సెన్సెక్స్ నికరంగా 524 పాయింట్లు(0.7 శాతం) పుంజుకుని 79,223 వద్ద ముగిసింది. ఎన్ఎస్ఈ నిఫ్టీ సైతం 191 పాయింట్లు(0.8 శాతం) ఎగసి 24,000 పాయింట్లకు ఎగువన 24,005 వద్ద నిలిచింది.

క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption

విలేకరులు కావలెను

క్రైమ్ మిర్రర్ తెలుగు దినపత్రికలో
పనిచేయుటకు సిటీ బ్యూరో, జిల్లా బ్యూరోలు,
నియోజకవర్గం, మండలాలవారీగా
అనుభవం కలిగిన రిపోర్టర్లు కావలెను.
ఆసక్తిగలవారు ఈ క్రింది
నెంబరుకు సంప్రదించగలరు.
93934 46188

## మంధాన సారథ్యంలో..

ముంబై: ఈనెల 10 నుంచి స్వదేశంలో ఐర్లాండ్‌తో జరుగబోయే మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌కు భారత మహిళల క్రికెట్ జట్టును స్మృతి మంధాన నడిపించనుంది. రెగ్యులర్ కెప్టెన్ హర్మన్‌ప్రీత్ సింగ్‌కు సెలక్టర్లు విశ్రాంతినిచ్చిన నేపథ్యంలో మంధాన సారథ్యాన భారత్ బరిలోకి దిగనుంది. హర్మన్‌ప్రీత్‌తో పాటు పేసర్ రేణుకాసింగ్ ఠాకూర్‌కు సైతం సెలక్టర్లు విశ్రాంతినిచ్చారు. వారి స్థానాల్లో రఘ్వి, సయాలి జట్టులోకి వచ్చారు. జనవరి 10, 12, 15న ఐర్లాండ్‌తో రాజ్‌కోట్ వేదికగా భారత్ మూడు వన్డేలు ఆడనుంది. కాగా ఇటీవల విండీస్ సిరీస్‌కు దూరమైన షఫాలీ వర్మను సెలక్టర్లు తాజా సిరీస్‌లోనూ పక్కనబెట్టారు.



## టూ టైర్ టెస్టు సిస్టమ్‌పై అగ్రజట్ల సుముఖత

### త్వరలోనే ఐసీసీ కీలక సమావేశం!

### గతంలో వ్యతిరేకించిన బీసీసీఐ

దుబాయ్: టెస్టు క్రికెట్‌ను మరింత జనరంజకంగా మార్చేందుకు ఐసీసీ కీలక అడుగులు వేస్తుందా? ఇటీవలే భారత్, ఆస్ట్రేలియా జట్ల మధ్య జరిగిన ఐదు మ్యాచ్‌ల టెస్టు సిరీస్‌కు రికార్డు స్థాయిలో ప్రేక్షకులు హాజరైన నేపథ్యంలో టెస్టులలో రెండంచెల (టూ టైర్) విధానాన్ని తీసుకొచ్చేందుకు ప్రణాళికలు రచిస్తుందా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. ప్రపంచ క్రికెట్‌లో అగ్రశ్రేణి బోర్డులుగా వెలుగొందుతున్న బీసీసీఐ, ఇంగ్లండ్ అండ్ వేల్స్ క్రికెట్ బోర్డు (ఈసీబీ), క్రికెట్ ఆస్ట్రేలియా (సీఏ) ఇందుకు సుముఖంగా ఉన్నట్టు ప్రముఖ ఆస్ట్రేలియా పత్రిక 'ది ఏజ్'లో కథనం ప్రచురితమైంది. ఇదే విషయమై ఐసీసీ చైర్మన్ జై షా త్వరలోనే సీఏ చీఫ్ మైక్ బేయిర్డ్‌తో పాటు ఈసీబీ అధ్యక్షుడు రిచర్డ్ థాంప్సన్ చర్చించనున్నట్టు సమాచారం.ప్రస్తుత ఫ్యూచర్ టూర్స్ ప్రోగ్రామ్ (ఎఫ్‌టీపీ) 2027 ముగిసిన వెంటనే టెస్టులలో రెండంచెల విధానాన్ని అమలుచేయాలని యోచిస్తున్నట్టు వినికిడి. మెల్‌బోర్న్ టెస్టుకు ప్రేక్షకులు పోటెత్తిన తర్వాత భారత మాజీ క్రికెటర్ రవిశాస్త్రి సైతం ఈ విధానాన్ని అమలు చేయాలని నొక్కిచెప్పాడు. దీని ప్రకారం టెస్టులలో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచే భారత్, ఆస్ట్రేలియా, ఇంగ్లండ్, న్యూజిలాండ్ వంటి జట్ల మధ్య ఎక్కువ మ్యాచ్‌లు జరగాలి. చిన్న జైట్లైన జింబాబ్వే, అఫ్గానిస్థాన్, బంగ్లాదేశ్ వంటి టీమ్‌లు తమలో తాము తలపడుతూ.. ఈ గ్రూప్ నుంచి అత్యుత్తమ ప్రదర్శన కనబరిచే జట్టుకు టైర్-1 విభాగంలో చోటు కల్పించాలి. కాగా గతంలోనే ఈ ప్రతిపాదనలు రాగా బీసీసీఐ దీనిని నాడు వ్యతిరేకించింది. దీనివల్ల చిన్న జట్లు తమ ఆదాయాన్ని గణనీయంగా కోల్పోతాయని, అగ్రశ్రేణి జట్ల మధ్య మ్యాచ్‌లు తప్ప మిగతావి ఎవరు చూస్తారని నాడు వాదించింది.

## నేటి నుంచే మలేషియా ఓపెన్

### అందరి చూపు సాత్విక్-చిరాగ్ జోడీ వైపే



కౌలాలంపూర్: ఈ ఏడాదిని విజయాలతో ఆరంభించేందుకు భారత షట్లర్లకు సువర్ణావకాశం! మంగళవారం నుంచే కౌలాలంపూర్ వేదికగా మలేషియా సూపర్ 1000 టోర్నమెంట్ మొదలుకానుంది. పారిస్ ఒలింపిక్స్ తర్వాత గాయాలు, ఇతరత్రా సమస్యలతో కాస్త వెనుకబడ్డ భారత పురుషుల డబుల్స్ ద్వయం సాత్విక్-చిరాగ్ ఈ టోర్నీలో బరిలోకి దిగనున్నారు. వీరితో పాటు సింగిల్స్ విభాగంలో స్టార్ షట్లర్లు హెచ్ఎస్ ప్రణయ్, లక్ష్యసేన్, ప్రియాన్షు రజావత్.. మహిళల సింగిల్స్‌లో మాళవిక బన్సోద్, ఆకర్షి కశ్యప్ వంటి యువ ఆటగాళ్లు తమ అదృష్టాన్ని పరీక్షించుకోనున్నారు. ఈ టోర్నీలో మూడుసార్లు ఫైనల్ చేరి రెండు సార్లు టైటిల్ నెగ్గిన సాత్విక్ జోడీ.. గతేడాది రన్నరప్‌తో సరిపెట్టుకుంది. అయితే ఈసారి మళ్లీ టైటిల్‌ను దక్కించుకోవాలని ఉవ్విళ్లూరుతోంది. అయితే ఆరంభ రౌండ్ల నుంచే ఈ జోడీకి కఠినమైన ప్రత్యర్థులు ఎదురుకానున్న నేపథ్యంలో వారిని ఎలా అధిగమిస్తారనేది ఆసక్తికరం.

# ఒకే ఒక్కడు!



| ఒక ఏడాదిలో అత్యధిక వికెట్లు |
|---|
| కపిల్‌దేవ్ 1983(సం), వికెట్లు: 75 |
| బుమ్రా 2024(సం), వికెట్లు: 71 |
| ఇమ్రాన్‌ఖాన్ 1982(సం), వికెట్లు: 62 |

**సుదీర్ఘ క్రికెట్ చరిత్రను ఒకసారి నిశితంగా పరిశీలిస్తే.. దిగ్గజ ప్లేయర్లు అద్భుత ఆటతీరుతో తమకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. ప్రత్యర్థి బౌలర్లకు పట్టపగలే చుక్కలు చూపిస్తూ కలలోకి వచ్చేలా చేశారు. 1998లో సచిన్ టెండూల్కర్, 2003లో రికీ పాంటింగ్, 2016లో విరాట్ కోహ్లీ ఒక ఊపు ఊపారు. ఆకాశమే హద్దు అన్నట్లు చెలరెగుతూ పరుగుల పండగ చేసుకున్నారు.**

ఈ ముగ్గురు బ్యాటర్లు అయితే మనం ఇప్పుడు చెప్పుకోబోయేది బ్యాటర్లకు దడ పుట్టించిన భారత పేస్‌గన్ జస్‌ప్రీత్ బుమ్రా గురించి. తాజాగా ముగిసిన బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలో ఏకంగా 32 వికెట్లతో ఎవరికి అందనంత ఎత్తులో నిలిచాడు. ఆస్ట్రేలియా బ్యాటర్లను అనామకులుగా మార్చుతూ పేస్ పిచ్‌లపై బెబ్బులిలా గర్జించాడు. 2024లో టెస్టుల్లో 71 వికెట్లు పడగొట్టిన బుమ్రా నంబర్‌వన్ బౌలర్‌గా నిలిచాడు. భారత స్టార్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా గురించి చెప్పుకోబోయే ముందు రెండు మాటలు పరిశీలించాలి. ఇటీవలే ముగిసిన బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలో బుమ్రా ప్రదర్శనను మనం ప్రత్యక్షంగా చూశాం. బ్యాటర్లు ఘోరంగా విఫలమైన వేళ భారాన్ని మొత్తం తన భుజ స్కంధాలపై మోస్తూ ఆసీస్ గడ్డపై బుమ్రా వికెట్లు నేలకూల్చాడు. ప్రపంచంలోనే వేగవంతమైన పిచ్‌పై పేరుగాంచిన పెర్త్‌లో మొదలైన బుమ్రా వికెట్ల జోరు ఆఖరిదైన సిడ్నీ వరకు దిగ్విజయంగా కొనసాగింది. వేదిక ఏదైనా వికెట్ల వేట విరామం లేకుండా పోయింది. పెర్త్‌లో విజయంతో ముచ్చటగా మూడోసారి బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ భారత్‌దే అనుకున్నారు. అంతలా బుమ్రా అద్భుత బౌలింగ్ ప్రదర్శన కొనసాగింది. దిగ్గజాల ప్రశంసలు: ఆస్ట్రేలియా పేస్ దిగ్గజం గ్లెన్ మెక్‌గ్రాత్..బుమ్రాపై ప్రశంసలు కురిపిస్తూ ఇలా అన్నాడు. 'బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలో బుమ్రా గనుక లేకపోయింటే సిరీస్ పూర్తిగా ఏకపక్షమయ్యేది. ఆసీస్‌పై బుమ్రా అంతలా ప్రభావం చూపించాడు. నిప్పులు చెరిగే బంతులతో వికెట్లు నేలకూల్చి భారత్‌ను పోటీలోకి తీసుకొచ్చాడు. బుమ్రా లేకపోతే భారత్ ఈ మాత్రం పోటీనైనా ఇచ్చి ఉండేది కాదు. వైవిధ్యమైన యాక్షన్‌తో బంతిని ఇరువైపులా స్వింగ్ చేయడంలో బుమ్రా ఆరితేరాడు. ప్రపంచక్రికెట్‌లో బుమ్రా ఓ అరుదైన బౌలర్. అతని గురించి ఎంత చెప్పుకున్న తక్కువే' అని అన్నాడు. మరోవైపు ఒంటిచేత్తో ఆసీస్‌కు ఎన్నో చిరస్మరణీయ విజయాలందించిన రికీ పాంటింగ్ స్పందిస్తూ 'ఇప్పటి వరకు నేను చూసిన అత్యుత్తమ బౌలింగ్ ఇది. సిరీస్‌లో చాలా వరకు పేస్ బౌలర్లకు పిచ్‌లు సహకరించాయి. మిగతా బౌలర్లతో పోలిస్తే బుమ్రా బౌలింగ్ చేస్తున్నప్పుడు బ్యాటింగ్ చేయడం చాలా కష్టమనిపించింది. ఒక రకంగా ఆసీస్ టాపార్డర్ బ్యాటర్లను దాదాపు సిరీస్ మొత్తంగా బుమ్రా అనామకులుగా మార్చేశాడు. అంతలా అతని ప్రభావం కనిపించింది. ఐదు టెస్టుల్లో 13.06 సగటుతో 32 వికెట్లు తీయడమంటే సాధారణ విషయం కాదు' అని అన్నాడు.

**బుమ్రా ది గ్రేట్:** పై రెండు ప్రశంసలు చాలు..బుమ్రా ఎంతలా భారత జట్టును ముందుకు నడిపించాడో. బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ ద్వారా బుమ్రా బౌలింగ్‌లో ఎవరెస్ట్ అంత ఎత్తు ఎదిగాడని చెప్పొచ్చు. ఇది కేవలం టెస్టులకే పరిమితం కాలేదు. గతేడాది ప్రతిష్ఠాత్మక టీ20 ప్రపంచకప్ గెలువడంలోనూ బుమ్రాదే కీలక పాత్ర. 11.8 సగటుతో 15 వికెట్లు పడగొట్టి ప్లేయర్ ఆఫ్ ద సిరీస్‌గా నిలిచాడు.

GHMC
hmda Growing Global
TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com



SRI SWAMI ASSOCIATES
ARCHITECTS • ENGINEERS • SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments
GHMC, HMDA, DTCP, TS-bpass, Layout, Building Permissions
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

# బెంగళూరులో హెచ్ఎంపీవీ వైరస్

### ప్రత్యేక సమావేశమైన కర్ణాటక ప్రభుత్వం



బెంగళూరు, జనవరి 6 (ఆర్ఎన్ఎ): కరోనా వైరస్‌కు పుట్టినిల్లు అయిన చైనాలో పుట్టిన మరో వైరస్ హ్యూమన్ మెటాన్యూమోవైరస్ భారత్‌లో ప్రవేశించిన సంగతి తెలిసిందే. కర్ణాటక రాజధాని బెంగళూరులోని బాప్టిస్ట్ ఆసుపత్రిలో 3, 8 నెలల చిన్నారులకు ఈ వైరస్ పాజిటివ్‌గా తేలింది. ఈ విషయాన్ని భారత వైద్య పరిశోధన మండలి సోమవారం ఉదయం వెల్లడించింది. ఈ నేపథ్యంలో కర్ణాటక ప్రభుత్వం అప్రమత్తమైంది. కర్ణాటక వైద్యారోగ్య శాఖ మంత్రి దినేష్ గుండూరావు ఆరోగ్యశాఖకు చెందిన ఉన్నతాధికారులతో అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారు. వైరస్ మరింత వ్యాప్తి చెందకుండా తీసుకోవాల్సిన చర్యలపై ఈ సమావేశంలో చర్చించారు. కాగా, హ్యూమన్ మెటా న్యూమోవైరస్‌ను మొదట 2001లో గుర్తించారు. 2011-12లో అమెరికా, కెనడా, ఐరోపా దేశాల్లో ఈ కేసులు నమోదయ్యాయి. హెచ్ఎంపీవీ వైరస్ సోకితే దగ్గు, జ్వరం, ముక్కు దిబ్బడ, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది వంటి లక్షణాలు కనిపిస్తాయి. వైరస్ తీవ్రత ఎక్కువగా ఉన్నవారిలో బ్రాంకైటిస్, నిమోనియా వంటి సమస్యలకు సైతం దారి తీయొచ్చు. సాధారణంగా వైరస్ సోకిన మూడు నుంచి ఆరు రోజుల్లో వ్యాధి లక్షణాలు కనిపిస్తాయి. దగ్గు, తుమ్ముల నుంచి వచ్చే తుంపరల ద్వారా వైరస్ వ్యాపిస్తుంది. వైరస్ సోకిన వారినిగానీ, వైరస్‌తో కలుషితమైన వస్తువులనుగానీ తాకి.. ఆ చేతులతో ముక్కు, మూతి, కళ్లను తాకితే వైరస్ సోకుతుంది. పిల్లలు, వృద్ధులు, రోగ నిరోధక వ్యవస్థ బలహీనంగా ఉన్న వారికి హెచ్ఎంపీవీ ముప్పు అధికంగా ఉంటుంది. తరచూ సబ్బుతో కనీసం 20 సెకన్లపాటు చేతులను శుభ్రం చేసుకోవాలి.



# ఇంజిన్‌లో మంటలు.. తప్పిన పెను ప్రమాదం


న్యూఢిల్లీ, (క్రైమ్ మిర్రర్): నేపాల్‌లో ఓ విమానానికి పెను ప్రమాదం తప్పింది. బుద్ధ ఎయిర్‌లైన్స్‌కు చెందిన విమానంఇంజిన్‌లో మంటలు చెలరేగాయి. దీంతో విమానాన్ని కాఠ్‌మాండూ ఎయిర్‌పోర్ట్‌లో అత్యవసరంగా ల్యాండ్ చేశారు. బుద్ధ ఎయిర్‌లైన్స్ విమానం సోమవారం సిబ్బంది సహా మొత్తం 76 మంది ప్రయాణికులతో నేపాల్ రాజధాని కాఠ్‌మాండూలోని త్రిభువన్ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి భద్రాపూర్‌కు బయల్దేరింది. అయితే, విమానం గాల్లోకి ఎగిరిన కాసేపటికే సాంకేతిక సమస్య తలెత్తింది. ఎడమవైపు ఇంజిన్‌లో మంటలు చెలరేగాయి. అప్రమత్తమైన పైలట్ ఈ విషయాన్ని వెంటనే అధికారులకు తెలియజేశారు. అనంతరం విమానాన్ని త్రిభువన్ ఎయిర్‌పోర్ట్‌కు మళ్లించి అక్కడ సేఫ్‌గా ల్యాండ్ చేశారు. దీంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. ఈ సమస్యపై ఎయిర్‌లైన్స్ స్పందించింది. విమానం ఇంజిన్‌లో సాంకేతిక సమస్య తలెత్తినట్లు వివరించింది. 'ఇంజిన్‌లో సాంకేతిక సమస్య తలెత్తింది. దీంతో విమానాన్ని తిరిగి కాఠ్‌మాండూ ఎయిర్‌పోర్ట్‌కు మళ్లించాం. ఉదయం 11:15 గంటలకు త్రిభువన్ అంతర్జాతీయ విమానాశ్రయంలో సురక్షితంగా ల్యాండ్ అయ్యింది. మా సాంకేతిక బృందం ప్రస్తుతం విమానాన్ని తనిఖీ చేస్తోంది. మరో విమానంలో ప్రయాణికులను భద్రాపూర్‌కు పంపించేందుకు ఏర్పాట్లు చేస్తున్నాం' అని బుద్ధ ఎయిర్‌లైన్స్ ఎక్స్ వేదికగా తెలిపింది.

## టూరిస్టు వెహికల్ ముందు ఖడ్గమృగం

### పడిపోయిన తల్లీకూతురు

న్యూఢిల్లీ, (క్రైమ్ మిర్రర్): పార్క్‌లో సఫారీకి వెళ్లిన కొందరు టూరిస్ట్‌లకు భయంకరమైన అనుభవం ఎదురైంది. టూరిస్ట్ వెహికల్ నుంచి ప్రమాదవశాత్తూ తల్లీ కూతురు కిందపడిపోయారు. ఈ ఘటనలో వారిద్దరూ తృటిలో ప్రాణాపాయం నుంచి తప్పించుకున్నారు. అస్సాం రాష్ట్రంలోని కాజీరంగ్ నేషనల్ పార్క్‌లో ఎన్నో అడవి జంతువులుంటాయి. అందులో ముఖ్యంగా ఒక కొమ్ము కలిగిన ఖడ్గమృగాలు చాలా ప్రత్యేకం. దేశంలోకెల్లా ఈ ఖడ్గమృగాలు కాజీరంగ్ పార్క్ లో తప్ప మరెక్కడా లేవు. చాలా అరుదుగా కనిపించే ఈ ఖడ్గమృగాలను చూసేందుకు దేశంలోని పలు ప్రాంతాల నుంచి పర్యాటకులు తరలివస్తుంటారు. అలా సఫారీకి వెళ్లిన తల్లీ కూతురికి ఊహించని అనుభవం ఎదురైంది. పర్యాటకులతో మూడు జీపులు ఒంటి కొమ్ము ఖడ్గమృగాలు ఉన్న చోటుకు రైడ్‌కు వెళ్లాయి. ఈ క్రమంలో రెండు వెహికల్స్ రైట్ తీసుకుంటుండగా.. ఓ జీపులోని తల్లీ కూతురు ఒక్కసారిగా రోడ్డుపైకి ఎగిరి పడ్డారు. ఖడ్గమృగం ముందు పడిపోయారు. ఇంతలో వారికి సమీపంలో ఉన్న మరో రినో మూడో జీపువైపుకు దూసుకెళ్లింది. ఈ ఘటనలో ఆ తల్లీ కూతురు తృటిలో తప్పించుకుని ప్రాణాలతో బయటపడ్డారు. ఇందుకు సంబంధించిన షాకింగ్ వీడియో ప్రస్తుతం వైరల్ అవుతోంది.

# తమిళనాడు అసెంబ్లీ నుంచి గవర్నర్ వాకౌట్




చెన్నై, (క్రైమ్ మిర్రర్): తమిళనాడు గవర్నర్ ఆర్ఎన్ రవి అసెంబ్లీ నుంచి వాకౌట్ చేశారు. జాతీయ గీతాన్ని అవమానించినట్లు ఆరోపించారు. అసెంబ్లీ సమావేశాల తొలి రోజు సంప్రదాయంగా సభ నుద్దేశించి ప్రసంగించేందుకు ఆయన నిరాకరించి వెళ్లిపోయారు. ఆ రాష్ట్రంలో శీతాకాల అసెంబ్లీ సమావేశాలు సోమవారం ప్రారంభమయ్యాయి. సంప్రదాయం ప్రకారం సభ సమావేశమైనప్పుడు రాష్ట్ర గీతం తమిళ్ థాయ్ వాల్తు, సభ ముగిసిన తర్వాత చివరలో జాతీయ గీతం ఆలపిస్తారు. అయితే ఈ నిబంధన మార్చాలని గవర్నర్ రవి డిమాండ్ చేశారు. సభ ప్రారంభంలో కూడా జాతీయ గీతం ఆలపించాలని సభా నాయకుడైన సీఎం స్టాలిన్, స్పీకర్ ఎం అప్పావును కోరారు. వారు నిరాకరించడంతో గవర్నర్ రవి సభ నుంచి వాకౌట్ చేశారు. ఈ నేపథ్యంలో గవర్నర్ చదవాల్సిన సంప్రదాయ ప్రసంగాన్ని స్పీకర్ ఎం అప్పావు చదివి వినిపించారు. కాగా, అసెంబ్లీ నుంచి గవర్నర్ రవి వాకౌట్‌పై రాజ్‌భవన్ ఒక ప్రకటన విడుదల చేసింది. తమిళనాడు అసెంబ్లీలో భారత రాజ్యాంగం, జాతీయ గీతాన్ని మరోసారి అవమానించినట్లు ఆరోపించింది. 'జాతీయ గీతాన్ని గౌరవించడం మన రాజ్యాంగంలో పొందుపరిచిన మొదటి ప్రాథమిక విధి. అన్ని రాష్ట్రాల శాసనసభల ప్రారంభం, చివరిలో జాతీయ గీతాన్ని పాడతారు. ఇవాళ తమిళనాడు అసెంబ్లీ ప్రారంభంలో తమిళ గీతం మాత్రమే పాడారు. జాతీయ గీతం కూడా పాడాలన్న గవర్నర్ విన్నపాన్ని నిరాకరించారు. ఈ నేపథ్యంలో రాజ్యాంగాన్ని, జాతీయతను అగౌరవపరిచే విషయంలో గవర్నర్ తీవ్ర ఆందోళన చెంది సభ నుంచి వెళ్లిపోయారు' అని పేర్కొంది. మరోవైపు గత ఏడాది ఫిబ్రవరిలో కూడా గవర్నర్ రవి అసెంబ్లీ నుంచి వాకౌట్ చేశారు. ప్రసంగం ప్రతి పెద్దగా ఉందని ఆరోపించారు.

# భారత్‌లో ప్రవేశించిన హెచ్ఎంపీవీ

## రెండు కేసులు నమోదు... ధృవీకరించిన అధికారులు... భయాందోళనలు ప్రజలు





న్యూఢిల్లీ, (క్రైమ్ మిర్రర్): కరోనా వైరస్‌కు పుట్టినిల్లుగా చెప్పుకునే చైనాలో హ్యూమన్ మెటాప్న్యూ మోవైరస్ తీవ్రంగా వ్యాప్తి చెందుతోన్న విషయం తెలిసిందే. వైరస్ రోగులతో అక్కడి ఆసుపత్రులు, శ్మశానవాటికలు కిక్కిరిసిపోతున్నట్లు అంతర్జాతీయ మీడియా పేర్కొంటోంది. ఈ నేపథ్యంలోనే తాజాగా హెచ్ఎమ్‌పీవీ వైరస్ ఇతర దేశాలకు కూడా వ్యాపిస్తోంది. తాజాగా భారత్‌లో రెండు రెండు కేసులు వెలుగుచూశాయి. కర్ణాటక రాజధాని బెంగళూరులోని బాప్టిస్ట్ ఆసుపత్రిలో 3, 8 నెలల చిన్నారులకు ఈ వైరస్ పాజిటివ్‌గా తేలింది. ఈ విషయాన్ని భారత వైద్య పరిశోధన మండలి సోమవారం ధృవీకరించింది. ఈ నేపథ్యంలో ఈ కొత్త వైరస్ లక్షణాలు, నివారణ చర్యల గురించి ఇప్పుడు తెలుసుకుందాం. హ్యూమన్ మెటాన్యూమోవైరస్‌ను(హెచ్ఎంపీవీ) మొదట 2001లో గుర్తించారు. 2011-12లో అమెరికా, కెనడా, ఐరోపా ఈ వైరస్ కేసులు నమోదయ్యాయి.

**లక్షణాలు ఏంటి?**

హెచ్ఎంపీవీ వైరస్ సోకితే సాధారణంగా దగ్గు, జ్వరం, ముక్కు దిబ్బడ, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది వంటి లక్షణాలు కనిపిస్తాయి. వైరస్ తీవ్రత ఎక్కువగా ఉన్నవారిలో బ్రాంకైటిస్, నిమోనియా వంటి సమస్యలకు సైతం దారి తీయొచ్చు. సాధారణంగా వైరస్ సోకిన మూడు నుంచి ఆరు రోజుల్లో వ్యాధి లక్షణాలు కనిపిస్తాయి.

**ఎలా సోకుతుంది?**

దగ్గు, తుమ్ముల నుంచి వచ్చే తుప్పిర్లు ద్వారా వైరస్ వ్యాపిస్తుంది. వైరస్ సోకిన వారికి షేక్‌హ్యాండ్ ఇచ్చినా, తాకినా వైరస్ సోకవచ్చు. వైరస్‌తో కలుషితమైన వస్తువులను తాకి, అవే చేతులతో ముక్కు, మూతి, కళ్లను తాకినా వైరస్ సోకుతుంది. ఎక్కువ ముప్పు ఎవరికి? పిల్లలు, వయోధికులు, రోగ నిరోధక వ్యవస్థ బలహీనంగా ఉన్న వారికి హెచ్ఎంపీవీ ముప్పు అధికం.

**హెచ్ఎంపీవీ ఎలా నివారించాలి?**

తరచూ సబ్బుతో కనీసం 20 సెకన్ల పాటు చేతులను శుభ్రం చేసుకోవాలి. శుభ్రం చేసుకోని చేతులతో ముఖాన్ని ముట్టుకోవద్దు. అనారోగ్య లక్షణాలతో ఉన్న వారికి కొంచెం దూరంగా మసులుకోవాలి. తరచూ ముట్టుకునే వస్తువులను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలి.

లక్షణాలు ఉన్నవారు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి?

దగ్గేటప్పుడు, తుమ్మేటప్పుడు ముక్కు, నోరుకు టిష్యూ లేదా కర్చీఫ్‌ను అడ్డుపెట్టుకోవాలి. తరచూ కనీసం 20 సెకన్ల పాటు సబ్బు, నీటితో శుభ్రం చేసుకోవాలి. వ్యక్తిగత వస్తువులు ఇతరులు వినియోగించడానికి ఇవ్వొద్దు. అనారోగ్యంగా ఉంటే ఇంటికే పరిమితం అవడం మంచిది.

**హెచ్ఎంపీవీకి వ్యాక్సిన్ ఉందా?**

హెచ్ఎంపీవీ నివారణకు వ్యాక్సిన్ లేదు. వ్యాధి లక్షణాలను తగ్గించేందుకు, మరిన్ని సమస్యలు తలెత్తకుండా నివారణగా మాత్రమే వైద్య చికిత్సను అందిస్తున్నారు.

# రెరా వ్యవహారాలన్నీ ఇక ఆన్‌లైన్‌లోనే

### రెరా పెండింగ్ దరఖాస్తులపై స్పెషల్ డ్రైవ్

### అధికారుల తీరుపై మంత్రి నారాయణ ఆగ్రహం



విజయవాడ, (క్రైమ్ మిర్రర్): ఆఫ్‌లైన్ కాకుండా ఇక ఆన్‌లైన్‌లోనే రెరా కార్యకలాపాలు వచ్చే నెల నుంచి అమలు చేసేలా చూస్తామని పురపాలకశాఖ మంత్రి నారాయణ ప్రకటించారు. రెరాలో ఆలస్యాలపై వచ్చిన ఫిర్యాదులపై స్పందిస్తూ..రెరా అధికారుల తీరుపై మంత్రి నారాయణ ఆగ్రహం వ్యక్తం చేశారు. దరఖాస్తులు పెండింగ్‌లో పెట్టడంపై మంత్రి ఫైర్ అయ్యారు. ఏపీ రెరాలో పెండింగ్ దరఖాస్తులపై మంత్రి ఈరోజు స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. రేరా అధికారులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రెరాలో అనుమతుల కోసం నెలల తరబడి దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి. ఈ విషయాన్ని మంత్రి దృష్టికి పలువురు బిల్డర్లు, డెవలపర్లు తీసుకొచ్చారు. ఎనిమిది నెలలుగా ఎందుకు దరఖాస్తులు పెండింగ్‌లో పెట్టారని మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. కావాలనే దరఖాస్తురాదులను వేధింపులకు గురి చేస్తునట్లు మంత్రికి ఫిర్యాదు చేశారు. ప్రభుత్వానికి చెడ్డ పేరు తెచ్చేలా వ్యవహరిస్తున్నారని కొంతమంది అధికారుల తీరుపై మండిపడ్డారు. అంశాల వారీగా పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులపై మంత్రి నారాయణ ఆరా తీశారు. రెరా అధికారులతో నారాయణ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మంత్రి ఏపీ రెరాకు సంబంధించి అనేక వినతులు వచ్చాయని.. 167 దరఖాస్తులు షార్ట్ ఫాల్స్ పంపారని తెలిపారు. పరిష్కారం కావడంలేదని కొన్ని ఫిర్యాదులు వచ్చాయన్నారు. మా సమాచారం అందుకుని 30 మంది క్లయింట్లు, ప్రతినిధులు వచ్చారు. అనేక అంశాల పై ఈరోజు వారితో చర్చించాం. ఇబ్బందులు పరిష్కారం కోసం కొన్ని సూచనలు చేశాం. ఇతర రాష్టాల్లో( అమలు చేసిన విధానాలను కూడా కొన్ని పరిశీలించాం. కమిటీ వేసి మరింత సరళతరంగా ఉండేలా చూస్తాం. అపార్ట్‌మెంట్, విల్లాలుకొనే వారు నష్టపోకుండా చూస్తాం. ప్రకటనలు చూసి కొనేవారు మోసపోకూడదనే రెరా తీసుకు వచ్చాం. అక్కడ ఉన్న సదుపాయాలు అగ్రిమెంట్ ప్రకారం ఉన్నాయా లేదా అనేది రెరా అధారిటీ పరిశీలిస్తుంది. నాలుగైదు అంశాలు మినహా అన్ని సమస్యలు పరిష్కరించాం' అని మంత్రి వెల్లడించారు. 2016 లో రెరా చట్టం అమల్లోకి వస్తే 2017 నుంచి నిబంధనలు అమలు చేస్తున్నామన్నారు. 167 దరఖాస్తులు పెండింగ్‌లో ఉండగా ఈనెలాఖరుకు పరిష్కరించాలని ఆదేశించామన్నారు. గత ప్రభుత్వంలో ఎన్నో ఇబ్బందులు పడ్డారని.. ఇప్పుడు వీటిని సాధ్యమైనంత త్వరగా పరిష్కరిస్తామని తెలిపారు. ఆఫ్ లైన్‌లో జరిగే విధానాన్ని ఆన్ లైన్‌లోకి తెస్తామన్నారు. టీడీఆర్ బాండ్‌లను తాత్కాలికంగా అన్ని చోట్లా ఆపామన్నారు. తణకు అంశంపై విచారణ పూర్తి అయ్యాక సీఎం చంద్రబాబుతో చర్చిస్తామని తెలిపారు. శుక్రవారం , శనివారం మధ్యాహ్నం మున్సిపల్ కమిషనర్‌లతో మాట్లాడానని.. ఈరోజు సాయంత్రం కూడా కాన్ఫరెన్స్ పెట్టినట్లు చెప్పారు. 822 టీడీఆర్‌లు రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్నాయన్నారు. ఈనెలాఖరులోపు వీటిని కూడా పూర్తి చేస్తామని స్పష్టం చేశఆరు. విశాఖలో అత్యధికంగా 184 టీడీఆర్‌లు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ బాగా అభివృద్ధి చెందాలని.. అనుమతుల విషయంలో ఎక్కడా ఇబ్బందులు లేకుండా చూస్తున్నామని చెప్పారు.

## టిడిపి నేతలపై దాడి కేసు

### పిన్నెల్లి అనుచరుడు కిశోర్‌కు రిమాండ్

పల్నాడు, (క్రైమ్ మిర్రర్): టిడిపి నేతలు బొండా ఉమా మహేశ్వరరావు, బుద్దా వెంకన్నపై దాడి కేసులో నిందితుడు, మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ప్రధాన అనుచరుడు తురకా కిశోర్‌కు మాచర్ల జూనియర్ సివిల్ కోర్టు 14 రోజుల రిమాండ్ విధించింది. హైదరాబాద్‌లో పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని కలిసేందుకు వస్తున్నాడన్న సమాచారం మేరకు విజయపురి సౌత్ ఠాణా ఎస్సై షఫీ బృందం రెండ్రోజుల క్రితం హైదరాబాద్‌కు వెళ్లింది. ఈ క్రమంలో ఉదయం కిశోర్‌ను, అతని సోదరుడు శ్రీకాంత్‌ను అదుపులోకి తీసుకుని.. మాచర్లకు తీసుకొచ్చారు. కిశోర్‌పై మూడు హత్యాయత్నాలతోపాటు మరో ఏడు ఇతర కేసులున్నాయి. ఆదివారం అతడిని హైదరాబాద్‌లో అరెస్టు చేసిన ఏపీ పోలీసులు.. కోర్టులో హాజరుపరిచారు. విచారణ చేపట్టిన న్యాయస్థానం రెండు వారాల రిమాండ్ విధించింది. ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో అరాచకాలకు పాల్పడటంతో నమోదైన కేసుల నేపథ్యంలో మే 22న పిన్నెల్లి సోదరులు హైదరాబాద్‌కు పారిపోయారు. అప్పటి నుంచి వారి అనుచరులు కూడా అజ్ఞాతంలోకి వెళ్లారు. తరువాత పిన్నెల్లి సోదరులిద్దరూ ముందస్తు బెయిల్‌పై బయట ఉన్నారు. ఈ నేపథ్యంలో ఆరు నెలలుగా కిశోర్.. బెంగళూరులో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా పనిచేస్తున్న తన అన్న శ్రీకాంత్ వద్దే ఉన్నట్లు సమాచారం. గత స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా వైకాపా నేతలు మాచర్ల నియోజకవర్గంలోని బొదిలవీడులో తెదేపా వారిని నామినేషన్లు వేయనీయకుండా కిశోర్ అడ్డుకున్నారు. దీంతో పార్టీ ఎన్నికల పరిశీలకులుగా బొండా ఉమ, బుద్దా వెంకన్నలను చంద్రబాబు అక్కడికి పంపారు.

## ఢిల్లీ సిఎం అతిషీ పై అనుచిత వ్యాఖ్యలు

### మీడియా ముందు భోరున విలపించిన అతిషి

న్యూఢిల్లీ, (క్రైమ్ మిర్రర్): ఢిల్లీ సీఎం అతిశీ మీడియా ముందే భోరున విలపించారు. మాజీ ఎంపీ, కల్కాజీ అసెంబ్లీ బీజేపీ అభ్యర్థి రమేష్ బిధూరి తన తండ్రిపై చేసిన అనుచిత వ్యాఖ్యలపై సోమవారం ఆమె స్పందించారు. రమేష్ బిధూరి వ్యాఖ్యలపై అతిశీ మీడియాతో మాట్లాడుతూ.. నా తండ్రిని బీజేపీ నేత ఘోరంగా అవమానించాడని కన్నీరు పెట్టుకున్నారు. రాజకీయాల కోసం బీజేపీ నేతలు దిగజారి పోతున్నారని.. రమేష్ బిధూరి వ్యాఖ్యలే ఇందుకు నిదర్శనమని ధ్వజమెత్తారు. నా తండ్రి తన జీవితమంతా ఉపాధ్యాయుడిగా పని చేసి.. ఎంతోమంది పేద, దిగువ మధ్యతరగతి కుటుంబాలకు చెందిన పిల్లలకు విద్య నేర్పించారనే విషయం రమేష్ బిధూరికి చెప్పాలనుకుంటున్నా. ఇప్పుడు నా తండ్రికి 80 సంవత్సరాలు. రాజకీయాల కోసం 80 ఏళ్ల వృద్ధుడిని రమేష్ బిధూరి దుర్భాషలాడాడు. ఈ దేశంలో రాజకీయాలు ఇంత దిగజారిపోతాయని నేను ఎప్పుడూ అనుకోలేదు' అంటూ అతిశీ ఎమోషనల్ అయ్యారు. త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో అతిశీ కల్కాజీ అసెంబ్లీ స్థానం నుండి బరిలోకి దిగుతోన్న విషయం తెలిసిందే. అతిశీకి పోటీగా కల్కాజీ నుంచి రమేష్ బిధూరి బీజేపీ అభ్యర్థిగా పోటీకి నిలబడ్డారు. ఈ క్రమంలోనే రమేష్ బిధూరి కల్కాజీలో ప్రచారం నిర్వహిస్తూ అతిశీపై అనుచిత వ్యాఖ్యలు చేశారు. ఇప్పటి వరకు అతిశీ మ్లర్గ÷నాగా ఉన్న ఆమె.. ఇప్పుడు అతిషి ఇప్పుడు సింగ్?గా మారిందని.. రాజకీయాల కోసం అతిశీ తన తండ్రిని కూడా మార్చేసిందని.. ఇది ఆమ్ ఆద్మీ పార్టీ లక్షణాన్ని ప్రతిబింబిస్తోందని రమేష్ బిధూరి వ్యక్తిగత విమర్శలు చేశారు. అంతేకాకుండా.. 2001లో భారత పార్లమెంట్?పై దాడికి పాల్పడిన ఉగ్రవాది అప్జల్ గురును క్షమించాలని ఆమె తల్లిదండ్రులు క్షమాభిక్ష పిటిషన్‌ను సమర్పించారని ఆయన ఆరోపించారు.



# మరొక చిత్రం కోసం..

నందమూరి వారసుడు మోక్షజ్ఞ కెమెరా ముందుకు రావడమే మిగిలింది. ఇక ఆయనతో వరుసగా సినిమాలు రూపొందించేందుకు దర్శక నిర్మాతలు ప్రణాళికలు సిద్ధం చేశారు. మోక్షజ్ఞ తొలి చిత్రం ప్రశాంత్ వర్మ దర్శకత్వంలో తెరకెక్కనున్న సంగతి తెలిసిందే. త్వరలోనే ఆ చిత్రం పట్టాలెక్కనుంది. బాలకృష్ణ తన వారసుడి కోసం స్వయంగా మెగాఫోన్ పట్టి 'ఆదిత్య 999 మ్యాక్స్' తీయడానికి రంగం సిద్ధం చేసుకుంటున్నారు. ఇవి కాకుండా, మరో చిత్రం కోసం సన్నాహాలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ మోక్షజ్ఞ – వెంకీ అట్లూరి కలయికలో సినిమాని నిర్మించనుంది. నిర్మాత సూర్యదేవర నాగవంశీ అధికారికంగా ఈ విషయాన్ని వెల్లడించారు.

# రామోజీ ఫిల్మ్ సిటీలో కూలీ యాక్షన్

త్వరలో 'కూలీ' సినిమాతో తెరపైకి రావడానికి సన్నద్ధమవుతున్నారు అగ్రకథానాయకుడు రజనీకాంత్. ఆయన ప్రధాన పాత్రలో నటిస్తున్న ఈ చిత్రాన్ని లోకేశ్ కనగరాజ్ తెరకెక్కిస్తున్నారు. యాక్షన్ థ్రిల్లర్‌గా ముస్తాబవుతున్న ఈ చిత్రంలో నాగార్జున, సత్యరాజ్, శ్రుతిహాసన్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ఇందులో భాగంగా రామోజీ ఫిల్మ్ సిటీలో ఈ సినిమాకి కీలకమైన యాక్షన్ సన్నివేశాలను చిత్రీకరిస్తున్నారు. శ్రుతిహాసన్‌తో పాటు జూనియర్ ఆర్టిస్టులపై ఈ సన్నివేశాలను తెరకెక్కిస్తున్నారు. కళానిధి మారన్ నిర్మిస్తున్న ఈ చిత్రంలో బాలీవుడ్ కథానాయకుడు ఆమిర్ ఖాన్ అతిథి పాత్రలో మెరవనున్నారు.







# థ్రిల్ పంచిన 'ముంజ్యా'..

ఎలాంటి అంచనాలు లేకుండా.. చిన్న చిత్రంగా విడుదలై ఈ ఏడాది బాక్సాఫీసు వద్ద కాసుల వర్షాన్ని కురిపించిన సినిమాల్లో 'ముంజ్యా' ఒకటి. ఆదిత్య సర్పోత్దార్ తెరకెక్కించిన ఈ చిత్రంలో బాలీవుడ్ కథానాయిక శార్వరీ వాఘ్, అభయ్ వర్మ, సత్యరాజ్ ప్రధాన పాత్రల్లో నటించారు. ఇందులో శార్వరీ తనలోని మరో కోణాన్ని తెరపై ఆవిష్కరించి ప్రశంసలు అందుకుంది. సుమారు రూ.30కోట్ల బడ్జెట్‌తో తీసిన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద రూ.130కోట్లు వసూళ్లు చేసింది.

# నవీన్ పొలిశెట్టి ఈజ్ బ్యాక్.. పొట్టచెక్కలయ్యేలా 'అనగనగా ఒకరాజు' టీజర్..

తెలుగు ప్రేక్షకులకు ఇష్టమైన హీరో నవీన్ పోలిశెట్టి. టాలీవుడ్ ఇండస్ట్రీలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నాడు. జాతిరత్నాలు సినిమాతో తెలుగు అడియన్స్ కు దగ్గరైన నవీన్.. ఆ తర్వాత వరుస సినిమాలు అనౌన్స్ చేశాడు. కొన్నాళ్ల క్రితం మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి సినిమాతో అడియన్స్ ముందుకు వచ్చిన నవీన్.. ఇప్పుడు అనగనగా ఒకరాజు సినిమాతో అలరించనున్నాడు. డైరెక్టర్ అనుదీప్ కెవి తెరకెక్కించిన జాతిరత్నాలు సినిమాతో తెలుగు ప్రేక్షకులకు దగ్గరయ్యాడు హీరో నవీన్ పొలిశెట్టి. అప్పటివరకు కొన్ని సినిమాల్లో ముఖ్య పాత్రలలో కనిపించిన నవీన్.. ఈ సినిమాతో హీరోగా మారాడు. కామెడీ నేపథ్యంలో వచ్చిన ఈ సినిమాలో తనదైన నటనతో కడుపుబ్బా నవ్వించాడు. ఆ తర్వాత మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి మూవీతో మరోసారి అడియన్స్ ముందుకు వచ్చాడు. ఇందులో నవీన్ జోడిగా అనుష్క నటించిన సంగతి తెలిసిందే. ఈ సినిమా సైతం పాజిటివ్ రెస్పాన్స్ అందుకుంది.





# చేసిన సినిమాలన్ని ఫ్లాప్.. అయినా తగ్గని క్రేజ్..

కేతిక శర్మ 2021లో విడుదలైన రొమాంటిక్ సినిమాతో హీరోయిన్ గా తెలుగు తెరకు పరిచయం అయ్యింది. ఆకాష్ పూరి జోడిగా నటించి మెప్పించింది. ఈ సినిమా ఆశించిన స్థాయిలో ఆకట్టుకోలేకపోయింది. ఆతర్వాత లక్ష్య అనే సినిమాలో నటించినప్పటికీ ఆ మూవీ నిరాశపరిచింది. వైష్ణవ్ తేజ్ తో రంగ రంగ వైభవంగా, అలాగే పవన్ కళ్యాణ్, సాయి ధరమ్ తేజ్ హీరోగా నటించిన బ్రో సినిమాలో నటించింది. వైష్ణవ్ తేజ్‌తో రంగ రంగ వైభవంగా, అలాగే పవన్ కళ్యాణ్, సాయి ధరమ్ తేజ్ హీరోగా నటించిన బ్రో సినిమాలో నటించింది.



# నార్త్ మీద జాన్వీ ఫోకస్ తగ్గించారా ?

జాన్వీ కపూర్ నార్త్ మీద ఫోకస్ తగ్గించారా? లేకుంటే పూర్తిగా సినిమాలే తగ్గిస్తున్నారా? ఈ విషయం మీదే డిబేట్ జరుగుతోంది నార్త్ సర్కిల్స్ లో. ఆఫ్టర్ దేవర జాన్వీ వే ఆఫ్ థింకింగ్‌లో మార్పు వచ్చిందా? దక్షిణాది సినిమాలతోనే వరల్డ్ ఫేమస్ కావాలని ఫిక్సయిపోయారా? కమాన్ లెట్స్ వాచ్... తంగం కేరక్టర్‌తో సౌత్ జనాలకు హలో చెప్పేశారు అతిలోక సుందరి శ్రీదేవి తనయ జాన్వీ కపూర్. తంగం కేరక్టర్‌తో సౌత్ జనాలకు హలో చెప్పేశారు అతిలోక సుందరి శ్రీదేవి తనయ జాన్వీ కపూర్. ఈ సినిమా 500 కోట్లు మార్కు దాటడంతో పాటు జాన్వీలోని గ్లామర్ ప్లస్ పెర్ఫార్మెన్స్ యాంగిల్స్ ని సౌత్ ఆడియన్స్ కి స్పెషల్‌గా పరిచయం చేసింది. దేవర తర్వాత నార్త్ అండ్ సౌత్ లో సైలెన్స్ మెయింటెయిన్ చేస్తున్నారు జాన్వీ. లేటెస్ట్ గా ఆమె నటిస్తున్న పరమసుందరి గ్లింప్స్ వచ్చేసింది. సిద్దార్థ్ మల్హోత్రాతో కలిసి ఆమె యాక్ట్ చేసిన పరమసుందరి వచ్చే ఏడాది జులై 25న విడుదల కానుంది.

# తెలంగాణ కథలతో కనెక్ట్ అవుతున్న సాయిపల్లవి

సాయిపల్లవికి, తెలంగాణ ప్రాంతానికి ఏదో తెలియని లింక్ ఉంది. లేకుంటే, తెలంగాణకు సంబంధించిన పాత్రలన్నీ ఆమెను వెతుక్కుంటూ వెళ్లడం ఏంటనే మాట చాలా సార్లు విన్నాం. లేటెస్ట్ గా పల్లవి మరోసారి తెలంగాణ ప్రాంతానికి చెందిన స్టోరీకి సిగ్నల్స్ ఇచ్చేసినట్టు తెలుస్తోంది. ఫిదా సినిమాతోనే జనాలను మెప్పించారు సాయిపల్లవి. ఆ సినిమాలో ఆమె తెలంగాణ శ్లాంగ్ మాట్లాడుతుంటే ఫిదా అయిపోయారు జనాలు. ఫిదా సినిమాతోనే జనాలను మెప్పించారు సాయిపల్లవి. ఆ సినిమాలో ఆమె తెలంగాణ శ్లాంగ్ మాట్లాడుతుంటే ఫిదా అయిపోయారు జనాలు. పక్కా తెలంగాణ పల్లె పిల్లగా ఆమె నటనను చూసి భానుమతి నిజంగానే సింగిల్ పీస్ అనుకున్నారు. రానాతో నటించిన విరాటపర్వంలోనూ తెలంగాణ యాసను ఇరగదీశారు సాయిపల్లవి. రవన్నను వెతుక్కుంటూ వెళ్లే అమ్మాయిగా సూపర్బ్ అనిపించుకున్నారు. నచ్చినవాడి కోసం ఊరూ వాడా దాటి వెళ్లిన ఆమె కేరక్టర్ ఇంకా జనాల గుండెల్లో మెదులుతూనే ఉంది. కొంతకాలంగా సినిమాలకు కాస్త దూరంగానే ఉన్న పల్లవి రీసెంట్‌గా అమరన్‌తో సందడి చేశారు.



Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. APTEL/2012/45151.